News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :301 | ఖమ్మం | శుక్రవారం డిసెంబర్ 12, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## మెస్సీ ఈవెంట్ కు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదు

- మెస్సీ హైదరాబాద్ పర్యటన ప్రైవేట్ కార్యక్రమం అని రేవంత్ వెల్లడి
- ఈవెంట్‌కు హాజరు కావాలని రాహుల్, ప్రియాంకలకు ఆహ్వానం
- ఈ నెల 13న ఉప్పల్ స్టేడియంలో ఎగ్జిబిషన్ మ్యాచ్



ప్రపంచ ఫుట్‌బాల్ స్టార్ లియోనల్ మెస్సీ హైదరాబాద్ పర్యటన పూర్తిగా ప్రైవేట్ కార్యక్రమమని, దీనితో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యక్ష సంబంధం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటన ముగించుకుని తిరిగి వస్తున్న సందర్భంగా ఆయన పార్లమెంట్ ఆవరణలో మీడియాతో మాట్లాడారు. మెస్సీ పర్యటనను ఒక ప్రైవేట్ సంస్థ

వివరాలు 2లో..




## తొలివిడత సర్పంచ్ ఎన్నికల్లో
# కాంగ్రెస్ హవా

- 'పంచాయతీ' తొలివిడతలో ఆ పార్టీ మద్దతుదారుల హవా
- రెండో స్థానంలో భారత రాష్ట్ర సమితి మద్దతుదారులు
- అర్ధరాత్రి 2 గంటల వరకు వచ్చిన ఫలితాలివి
- 84.28% పోలింగ్.. అత్యధికం యాదాద్రిలో 92.88%

తెలంగాణ పల్లెపోరులో హస్తం సత్తా చాటింది. గురువారం జరిగిన తొలివిడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అర్ధరాత్రి 2 గంటల వరకు వెల్లడైన ఫలితాల మేరకు ఏకగ్రీవాలతో కలుపుకొని అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులు 2,383 సర్పంచి స్థానాల్లో విజయదుందుభి మోగించారు. సిద్దిపేట మినహా మిగిలిన జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంది. పలు చోట్ల గట్టిపోటీ ఇచ్చిన ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి 1,146 పంచాయతీలను గెలుపొందింది. స్వతంత్ర అభ్యర్థులు 455 చోట్ల విజయం సాధించారు. వీటిలో సీపీఎం 14, సీపీఐ 16 చోట్లకు పైగా గెలిచాయి. భాజపా రెండువందల లోపు స్థానాలకు పరిమితమైంది. శీతాకాలమైనా ఉదయం ఆరు గంటల నుంచే పోలింగు కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. 7 గంటల నుంచి ఓటుహక్కు వినియోగించుకున్నారు. పలుచోట్ల మహిళలు చంటి పిల్లలతో.. కొందరు వృద్ధులు అంబులెన్స్‌లో పోలింగ్ కేంద్రానికి వచ్చారు. తొలివిడత ఎన్నిక జరిగే ప్రాంతాల్లో 396 పంచాయతీలు ఏకగ్రీవం కాగా.. 3,834 సర్పంచి, 27,678 వార్డు సభ్యుల స్థానాలకు పోలింగ్ జరిగింది. 84.28 శాతం ఓటింగ్ నమోదైంది. అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 92.88 శాతం పోలింగ్ జరగ్గా...

వివరాలు 2లో..

## ప్రధాని మోదీకి ట్రంప్ ఫోన్ కాల్...

### ద్వైపాక్షిక సంబంధాలపై కీలక చర్చ!



- ప్రధాని మోదీకి ఫోన్ చేసిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
- ద్వైపాక్షిక సంబంధాలు, అంతర్జాతీయ పరిణామాలపై చర్చ
- వాణిజ్యం, రక్షణ, సాంకేతిక రంగాల్లో సహకారంపై సమీక్ష
- త్వరలో భారత్‌లో పర్యటిస్తానని ఇటీవల వ్యాఖ్యానించిన ట్రంప్
- మోదీ గొప్ప నాయకుడని, తన స్నేహితుడని ప్రశంసలు

వివరాలు 2లో..

## సామాన్యులకు తత్కాల్ టిక్కెట్లు అందేలా రిజర్వేషన్ వ్యవస్థను తీర్చిదిద్దాం



- ఆధార్ ఆధారిత ఓటీపీ వ్యవస్థను దశలవారీగా అందుబాటులోకి తెచ్చామని వెల్లడి
- 322 రైళ్లకు ఓటీపీ వర్తింప జేశామన్న అశ్వినీ వైష్ణవ్
- 3.02 కోట్ల అనుమానాస్పద యూజర్ ఐడీలను డీయాక్టివేట్ చేసినట్లు వెల్లడి

సామాన్యులకు సాధారణ, తత్కాల్ టిక్కెట్లు అందుబాటులో ఉండేలా రిజర్వేషన్ వ్యవస్థను తీర్చిదిద్దేందుకు అనేక చర్యలు తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. తత్కాల్ వ్యవస్థలో పారదర్శకతను తీసుకువచ్చేందుకు ఆధార్ ఆధారిత ఓటీపీ వ్యవస్థను దశలవారీగా అందుబాటులోకి తెచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు లోక్‌సభలో ఆయన ఒక

వివరాలు 2లో..

# సిట్ ఎదుట లొంగిపోండి

### మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్‌రావుకు సుప్రీంకోర్టు ఆదేశం
### ఫోన్‌ట్యాపింగ్ కేసులో కస్టోడియల్ విచారణకు అనుమతి



ఫోన్‌ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకొంది. ప్రధాన నిందితుడిగా ఉన్న మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్‌రావును పోలీసు కస్టడీలోకి తీసుకొని విచారించడానికి సుప్రీంకోర్టు అనుమతిచ్చింది. శుక్రవారం ఉదయం 11 గంటలకల్లా సిట్ అధికారి ఏసీపీ వెంకటగిరి(జూబ్లీహిల్స్ స్టేషన్) ముందు లొంగిపోవాలంది. ఈ మేరకు జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఆర్.మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం గురువారం ఉత్తర్వులిచ్చింది. విచారణ సమయంలో పిటిషనర్‌కు భౌతికంగా ఎలాంటి హాని తలపెట్టకూడదంది. అవసరమైన మందులు, కోరితే ఇంటి నుంచి ఆహారం అందించాలని చెబుతూ విచారణను వచ్చే శుక్రవారానికి వాయిదా వేసింది. కస్టోడియల్ విచారణ ఆధారంగా తదుపరి ఏం చేయాలో ఆ రోజు చెబుతామని పేర్కొంది. గురువారం తొలుత ప్రభాకర్‌రావు

వివరాలు 2లో..

## నాణేలు, వారసత్వ అధ్యయనాల్లో అగ్రస్థానంలో నిలవాలి



నాణేలు, వారసత్వ అధ్యయనాల్లో తెలంగాణ అగ్రస్థానంలో నిలవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఎంసీహెచ్ఆర్‌డీలో దక్షిణ భారతదేశ నాణేలు–ఆర్థిక వ్యవస్థ అనే అంశంపై వారసత్వ శాఖ, జాతీయ నాణేల సంస్థ(ఎన్ఎస్ఐ) ఆధ్వర్యంలో రెండు రోజుల జాతీయ సదస్సు గురువారం ప్రారంభమైంది. పరిశోధనా పత్రాల సంకలనాన్ని ఆవిష్కరించిన భట్టి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ సదస్సు కొత్త

వివరాలు 2లో..

## మంత్రి కొండా సురేఖపై నాంపల్లి కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ

- కొండా సురేఖ తనపై అభ్యంతకర వ్యాఖ్యలు చేశారంటూ కేటీఆర్ పరువు నష్టం కేసు
- కేసులో విచారణకు హాజరు కాని కొండా సురేఖ
- తదుపరి విచారణను ఫిబ్రవరి 5కు వాయిదా వేసిన నాంపల్లి కోర్టు



తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖపై నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. మంత్రి సురేఖ తనపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరువు నష్టం దావా వేశారు. ఈ కేసు విచారణకు ఆమె హాజరు కాలేదు. దీంతో నాంపల్లి కోర్టు ఆమెపై నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. పిటిషన్‌పై విచారణ సందర్భంగా కొండా సురేఖ ప్రత్యక్షంగా కోర్టుకు హాజరు కాకపోవడంపై న్యాయమూర్తి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది ఫిబ్రవరి ఐదో తేదీలోపు కొండా సురేఖ నేరుగా కోర్టులో హాజరు కావాలని ఆదేశించింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 5కు వాయిదా వేసింది.

వివరాలు 2లో..

## ఈ ఫలితాలు ప్రభుత్వంపై ప్రజల విశ్వాసానికి నిదర్శనం



గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారుల విజయం ప్రభుత్వంపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. సంక్షేమం, సామాజిక న్యాయం, అభివృద్ధికి ప్రజలు పట్టం కట్టారన్నారు. పార్టీ బలపరిచిన అభ్యర్థుల్లో 80 శాతానికి పైగా గెలుపొందడంపై గురువారం

వివరాలు 2లో..

## ఏపీ, తెలంగాణ, అండమాన్ బీజేపీ ఎంపీలతో మోదీ భేటీ

### చంద్రబాబు పాలనపై మోదీ ప్రశంసలు.. జగన్ విమర్శలను తిప్పికొట్టాలని ఆదేశం!



- పెట్టుబడులు కూడా ఏపీ వైపు వెళుతుండటం హర్షణీయమని వెల్లడి
- తెలంగాణలో బీజేపీ ప్రతిపక్ష పాత్ర పోషించట్లేదని అసంతృప్తి
- తెలుగు ఎంపీలు జాతీయ అంశాలపై చురుగ్గా ఉండాలని దిశానిర్దేశం

వివరాలు 2లో..

# ప్రధాని మోదీకి ట్రంప్ ఫోన్ కాల్...

భారత్, అమెరికా మధ్య సంబంధాలు మరింత బలోపేతం అవుతున్నాయనడానికి సూచికగా, ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మధ్య గురువారం టెలిఫోన్ సంభాషణ జరిగింది. ఈ సందర్భంగా ఇరువురు నేతలు ద్వైపాక్షిక సంబంధాల పురోగతితో పాటు పలు ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై విస్తృతంగా చర్చించుకున్నారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యాన్ని పెంపొందించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను కొనసాగించాల్సిన ప్రాముఖ్యతను వారు నొక్కి చెప్పారు.

ఈ సంభాషణ అనంతరం ప్రధాని మోదీ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ, "అధ్యక్షుడు ట్రంప్‌తో చాలా ఆత్మీయంగా, ఫలవంతంగా సంభాషణ జరిగింది. ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని సమీక్షించాం. ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపై చర్చించాం. ప్రపంచ శాంతి, సుస్థిరత, శ్రేయస్సు కోసం భారత్, అమెరికా కలిసికట్టుగా పనిచేయడం కొనసాగిస్తాయి" అని పేర్కొన్నారు.

'భారత్-అమెరికా సమగ్ర అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యం'లో పురోగతిని నేతలిద్దరూ సమీక్షించారు. అన్ని రంగాల్లో ద్వైపాక్షిక సహకారం నిలకడగా బలపడుతుండటం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా 'ఇండియా%-%యూఎస్ కాంపాక్ట్' (%జూవీూజు%) అమలులో భాగంగా కీలకమైన సాంకేతికతలు, ఇంధనం, రక్షణ, భద్రత వంటి ప్రాధాన్యతా రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించుకోవడంపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఉమ్మడి సవాళ్లను ఎదుర్కోవడానికి, ఉమ్మడి ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్లడానికి కలిసి పనిచేయాలని ఇరువురు నేతలు అంగీకరించారు. ఇదిలా ఉండగా, గత నెలలో ట్రంప్ ప్రధాని మోదీపై ప్రశంసలు కురిపించారు. మోదీని "గొప్ప వ్యక్తి", "నా స్నేహితుడు" అని అభివర్ణిస్తూ, త్వరలోనే భారత్‌లో పర్యటించాలనే యోచనలో ఉన్నట్లు తెలిపారు. నవంబర్ 6న వైట్‌హౌస్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "మోదీ నా స్నేహితుడు, మేం మాట్లాడుకుంటాం. నన్ను అక్కడికి రమ్మని కోరుతున్నారు. నేను వెళతాను"

అని అన్నారు. 2020లో తన భారత పర్యటన అద్భుతంగా జరిగిందని కూడా ఆయన గుర్తుచేసుకున్నారు.

భారత్‌తో వాణిజ్య చర్చలు చాలా సానుకూలంగా సాగుతున్నాయని ట్రంప్ వెల్లడించారు. ఈ వ్యాఖ్యలకు బలం చేకూరుస్తూ, వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లెవిట్ కూడా ఇటీవల కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోదీ పట్ల ట్రంప్‌కు గొప్ప గౌరవం ఉందని, ఇరువురు నేతలు తరచుగా మాట్లాడుకుంటారని ఆమె తెలిపారు. వాణిజ్య అంశంపై భారత ప్రతినిధులతో తమ బృందం ఉన్నతస్థాయిలో చర్చలు జరుపుతోందని స్పష్టం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా జరిగిన ఫోన్ సంభాషణ రెండు దేశాల మధ్య వ్యూహాత్మక బంధాన్ని మరింత పటిష్ఠం చేసే దిశగా ఒక ముఖ్యమైన ముందడుగుగా భావిస్తున్నారు.

## తొలివిడత సర్పంచ్ ఎన్నికల్లో

# కాంగ్రెస్ హవా

- మొదటి పేజి తరువాయి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యల్పంగా 71.79 శాతం ఓట్లు పోలయ్యాయి.

ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెంలో కాలు విరిగిన గుత్తా బసవయ్య వేలిముద్ర తీసుకుంటున్న పోలింగ్ సిబ్బంది

అర్ధరాత్రి దాటాకా కొనసాగిన కౌంటింగ్‌మొత్తం 53,57,277 మందికి గాను 45,15,141 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. వీరిలో అత్యధికంగా మహిళలు 23,15,796 మంది ఓటు వేయగా.. పురుషులు 21,99,267, ఇతరులు 78 మంది పోలింగ్‌లో పాల్గొన్నారు. ఖమ్మం, నల్గొండ, సూర్యాపేటల్లోనూ 90 శాతానికి పైగా ఓటింగ్ నమోదైంది. మధ్యాహ్నం 1 గంటకు పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు మొదలైంది. చాలా చోట్ల ఉత్కంఠభరితంగా లెక్కింపు జరిగింది. ఒకటి, రెండు, మూడు ఓట్ల తేడా ఉండడంతో పలు దఫాలు రీకౌంటింగ్ నిర్వహించారు. దీంతో లెక్కింపు అర్ధరాత్రి దాటాకా కొనసాగింది. నల్గొండ, ఖమ్మం, మెదక్, యాదాద్రి, వరంగల్, ఆదిలాబాద్, సూర్యాపేట, కరీంనగర్, కామారెడ్డి, జనగామ, నాగర్‌కర్నూల్, నారాయణపేట, నిజామాబాద్, నిర్మల్, పెద్దపల్లి, మంచిర్యాల, రాజన్నసిరిసిల్ల, వికారాబాద్, వరంగల్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, జగిత్యాల జిల్లాల్లో కాంగ్రెస్ ఆధిపత్యం కనపరచగా.. సిద్దిపేట జిల్లాలో భారత రాష్ట్ర సమితి ముందుంది. మహబూబ్‌నగర్, మహబూబాబాద్, వనపర్తి, భద్రాద్రి, సంగారెడ్డి, రంగారెడ్డి, హనుమకొండ జిల్లాల్లో కాంగ్రెస్‌కు భారత రాష్ట్ర సమితి గట్టిపోటీ ఇచ్చింది. వార్డు సభ్యుల ఎన్నికల్లోనూ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు ఎక్కువ స్థానాల్లో గెలిచారు.

# సిట్ ఎదుట లొంగిపోండి

- మొదటి పేజి తరువాయి

తరఫున సీనియర్ న్యాయవాది రంజిత్‌కుమార్ వాదనలు వినిపించారు. ఇది పూర్తి రాజకీయ కక్షతో కూడిన కేసని, తాను అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభాకర్‌రావును అరెస్ట్ చేయిస్తానని 2021లో, ఆ తర్వాత కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలోనూ ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారని ధర్మాసనం దృష్టికి తెచ్చారు. పిటిషనర్ ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన హార్డ్‌డిస్క్‌ల ధ్వంసం జరిగినట్లు ప్రభుత్వం ఆరోపిస్తోందని, కానీ ఆ పని తానొక్కడే చేయలేదని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలోని రివ్యూ కమిటీ ఆదేశాల మేరకు నిబంధనల ప్రకారం దాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. జస్టిస్ బీవీ నాగరత్న స్పందిస్తూ "ఉత్తర్వులుంటే చూపెట్టండి" అని అడిగారు. అందుకాయన బదులిస్తూ ఫోన్‌ట్యాపింగ్‌కు అవసరమైన పరిపాలన, ఆర్థికపరమైన అనుమతులన్నీ అప్పటి ఇంటెలిజెన్స్ చీఫ్ ఏడీజీ అనిల్‌కుమార్ ఇచ్చారని చెప్పారు.

**ఏడీజీ ఫోనూ ట్యాప్ చేశారు: సొలిసిటర్ జనరల్**

సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా జోక్యం చేసుకుంటూ పిటిషనర్ ఏడీజీపై ఆరోపణలు చేస్తున్నారని, వాస్తవంగా ఆయన ఫోన్‌ను కూడా వీళ్లు ట్యాప్ చేశారని చెప్పారు. తర్వాత జస్టిన్ నాగరత్న స్పందిస్తూ... కేసు నేపథ్యం గురించి ఇదివరకే విన్నాం. మేం మే 29న జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం మీరు దర్యాప్తునకు సహకరిస్తున్నారా? లేదా? అన్నది మాత్రం చెప్పండని ప్రభాకర్‌రావు న్యాయవాదికి సూచించారు. అందుకు ఆయన స్పందిస్తూ పిటిషనర్ ఇప్పటి వరకు సిట్ అధికారుల ముందు ఆరుసార్లు హాజరై... అన్ని క్లౌడ్‌లలోని పాస్‌వర్డ్‌లను రీసెట్ చేసి సమాచారమిచ్చినట్లు చెప్పారు. అమెరికా ఫోన్ డిస్‌కనెక్ట్ అయినందున అందులోని వివరాలు చూపలేకపోయారని పేర్కొన్నారు. అప్పుడు జస్టిస్ మహాదేవన్ జోక్యం చేసుకుంటూ "పిటిషనర్ దాదాపు 26 హార్డ్‌డిస్క్‌లను తొలగించి, ఏడు కొత్తవి పెట్టారు. ఇదివరకు క్లౌడ్‌పాస్‌వర్డ్ ఇవ్వాలని ఆదేశించినప్పుడు మరిచిపోయినట్లు చెప్పారు. తర్వాత ఆయనకు అన్నీ గుర్తుకొచ్చాయి. దాని ఆధారంగా పోలీసులు వాటిని తెరిచి చూసినప్పుడు ఏమీ కనిపించలేదు. అది నేరం కాదా? 26 హార్డ్‌డిస్క్‌లను ఎలా ధ్వంసంచేస్తారు" అని ప్రశ్నించారు.

అందుకు రంజిత్‌కుమార్ బదులిస్తూ రివ్యూ కమిటీ ఆదేశాల మేరకు అలా చేసినట్లు చెప్పారు. అప్పుడు జస్టిస్ మహాదేవన్ స్పందిస్తూ "మీకు హార్డ్ డిస్క్‌లలోని డేటా తొలగించడానికే అనుమతి ఉంటుంది తప్పితే ధ్వంసం చేయడానికి కాదు. అందుకే దర్యాప్తునకు మీ వ్యక్తిగత హాజరు అవసరం. 26 హార్డ్‌డిస్క్‌లను తీసుకెళ్లడానికి ఏ అధికారికీ అనుమతి ఉండదు" అని పేర్కొన్నారు. దానికి రంజిత్‌కుమార్ స్పందిస్తూ పిటిషనరేమీ వాటిని తీసుకుపోలేదని పేర్కొనగా... జస్టిస్ బీవీనాగరత్న మాట్లాడుతూ... "క్లౌడ్‌లో డేటా లేకపోవడంతో ఈ కేసుకు అవసరమైన సమాచారాన్ని సేకరించలేక పోయినట్లు అధికారులు చెబుతున్నారు. మీరు డేటాను ఇంకెక్కడైనా దాచి ఉండొచ్చంటున్నారు. అందువల్ల పిటిషనర్‌ను విచారించనివ్వండి" అని అన్నారు. ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను పెండింగ్‌లో పెడుతూనే మే 29న ఇచ్చిన మధ్యంతర రక్షణఉత్తర్వులను సవరించి ఆయన్ను కస్టోడియల్ ఇంటరాగేషన్‌కు అనుమతించారు.

**ఇదీ కేసు నేపథ్యం**

ఫోన్‌ట్యాపింగ్ కేసులో తన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టేస్తూ మే 2న తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ప్రభాకర్‌రావు అదే నెల 9న సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఆయనకు మధ్యంతర రక్షణ కల్పిస్తూ మే 29న సుప్రీంకోర్టు ఉత్తర్వులిచ్చింది. ఆ సమయంలో అమెరికాలో ఉన్న ఆయన్ను కేసు విచారణలో పాల్గొనేందుకు స్వదేశానికి రావడానికి అనుమతిచ్చింది.

ఉత్తర్వులందిన 3 రోజుల్లోపు ఆయన దర్యాప్తు అధికారిముందు హాజరుకావాలంది. దర్యాప్తు నివేదికను సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు ఆదేశిస్తూ వచ్చింది. ఆధారాలు ధ్వంసం చేసి దర్యాప్తునకు ప్రభాకర్‌రావు అడ్డంకులు సృష్టిస్తున్నారని మే 29న ఇచ్చిన మధ్యంతర బెయిల్‌ను రద్దు చేయాలని తెలంగాణ ప్రభుత్వం సెప్టెంబరు 22న సుప్రీంకోర్టుకు విన్నవించింది.

స్పందించిన ధర్మాసనం ప్రభాకర్‌రావు ఐక్లౌడ్/క్లౌడ్ పాస్‌వర్డ్‌ని ఫోరెన్సిక్ అధికారుల సమక్షంలో రీసెట్‌చేసి అందులోని వివరాలను దర్యాప్తు అధికారులకు అందించాలని అక్టోబరు 14న ఆదేశించింది. 'విచారణకు సహకరించాలన్న షరతుకు లోబడి పిటిషనర్‌కు మధ్యంతర రక్షణ కల్పించాం...దర్యాప్తునకు సహకరించకపోవడం మంచిదికాదు' అని జస్టిస్ బీవీనాగరత్న ఆ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఆ తర్వాత అనారోగ్యకారణంగా ప్రభాకర్‌రావు కోరిక మేరకు వాయిదాపడుతూ వచ్చిన పిటిషన్‌పై గురువారం విచారణ జరిగింది.

# చంద్రబాబు పాలనపై మోదీ ప్రశంసలు..

## జగన్ విమర్శలను తిప్పికొట్టాలని ఆదేశం!

ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ముందుకు సాగడం శుభపరిణామమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రాష్ట్రంలో పరిపాలనపై తనకు మంచి ఫీడ్‌బ్యాక్ వచ్చిందని, పెట్టుబడులు కూడా ఏపీ వైపు వెళుతుండటం హర్షణీయమని, అది అభివృద్ధికి సూచిక అని ప్రశంసించారు.

ఈరోజు ఢిల్లీలో ఏపీ, తెలంగాణ, అండమాన్ రాష్ట్రాలకు చెందిన బీజేపీ ఎంపీలతో ప్రధాని అల్పాహార విందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు అరగంట పాటు ఆయన ఎంపీలతో మాట్లాడారు. ఈ సమావేశంలో ఏపీ బీజేపీ ఎంపీలకు మోదీ కీలక సూచన చేశారు. వైసీపీ అధినేత జగన్, ఆయన పార్టీ సోషల్ మీడియాలో చేస్తున్న విమర్శలను బీజేపీ కూడా అంతే దీటుగా తిప్పికొట్టాలని ప్రధాని ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. ఏపీలో సానుకూల వాతావరణం ఉందని, దానిని కాపాడుకోవాలని సూచించారు. అదే సమయంలో, తెలంగాణ బీజేపీ ఎంపీల పనితీరుపై ప్రధాని మోదీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. రాష్ట్రంలో పార్టీ ప్రతిపక్ష పాత్రను కూడా సమర్థంగా పోషించడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. "మంచి టీమ్‌ని ఏర్పాటు చేసుకుని ప్రభుత్వాన్ని ఎదుర్కోవడానికి సమస్యేంటి? పార్టీ గ్రాఫ్ పెంచుకోవడానికి మంచి అవకాశం ఉన్నా ఎందుకు విఫలమవుతున్నారు?" అని ఆయన ప్రశ్నించినట్లు తెలిసింది.

తెలుగు రాష్ట్రాల ఎంపీలు జాతీయ అంశాలపై చురుగ్గా స్పందించాలని, దేశంలోని ఇతర రాష్ట్రాల్లో కూడా పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకోవాలని మోదీ సూచించారు.

## ఈ ఫలితాలు ప్రభుత్వంపై ప్రజల విశ్వాసానికి నిదర్శనం

- మొదటి పేజి తరువాయి

ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. 'సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రెండేళ్ల పాలనలో సంక్షేమం, అభివృద్ధి పథకాలతో ప్రజలకు చేరువయ్యాం. మా పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారని ఈ ఎన్నికల్లో స్పష్టమైంది. సీఎం, మంత్రులు గ్రామస్థాయి సమస్యలను అర్థం చేసుకొని వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేయడం, గ్రామీణ ఓటర్లలో కాంగ్రెస్‌పై విశ్వాసం పెరిగేందుకు కారణమైంది. బడుగు బలహీనవర్గాలు, మైనారిటీలు, దళితులు, గిరిజనులు, మహిళలు, రైతులు, యువత విస్తృతంగా పార్టీకి మద్దతు తెలపడం గ్రామ పాలనా వ్యవస్థలో నూతన దిశకు సంకేతం. ఈ విజయం పార్టీపై మరింత బాధ్యతను పెంచింది' అని మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు.

## సామాన్యులకు తత్కాల్ టిక్కెట్లు అందేలా రిజర్వేషన్ వ్యవస్థను తీర్చిదిద్దాం

- మొదటి పేజి తరువాయి

ప్రశ్నకు గురువారం లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు.

తత్కాల్ టిక్కెట్ల జారీ విషయంలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టడంతో పాటు ఐఆర్‌సీటీసీ ఖాతాల ఏరివేతను కూడా చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు 3.02 కోట్ల అనుమానాస్పద యూజర్ ఐడీలను డీయాక్టివేట్ చేసినట్లు వెల్లడించారు. ఆకామయ్ వంటి యాంటీ బాట్ టెక్నాలజీని వినియోగించి నకిలీ, ఆటోమేటెడ్ ప్రయత్నాలను అడ్డుకున్నామని అన్నారు. ప్రస్తుతం 322 రైళ్లకు ఆధార్ ఆధారిత ఓటీపీ వ్యవస్థను వర్తింపజేశామని ఆయన అన్నారు. దీని ద్వారా ఆయా రైళ్లలో తత్కాల్ టిక్కెట్ల అందుబాటు సమయం దాదాపు 65 శాతం మేర పెరిగిందని తెలిపారు. అలాగే రిజర్వేషన్ కౌంటర్ల వద్ద తత్కాల్ బుకింగ్స్‌కు ఓటీపీ వెరిఫికేషన్ విధానాన్ని డిసెంబర్ 4 వరకు 211 రైళ్లకు వర్తింపజేసినట్లు తెలిపారు. దీనివల్ల 96 పాపులర్ రైళ్ల టిక్కెట్ల అందుబాటు సమయం 95 శాతం మేర పెరిగిందని కేంద్ర మంత్రి వెల్లడించారు.

## నాణేలు, వారసత్వ అధ్యయనాల్లో అగ్రస్థానంలో నిలవాలి

- మొదటి పేజి తరువాయి

ఆలోచనలను రగిలించే వేదిక కావాలని కోరుకుంటున్నానన్నారు. వివిధ సంస్థల మధ్య సహకారం ఎరగాలని, యువ పరిశోధకులు అంతర్‌శాస్త్రీయ అధ్యయనాలపై దృష్టి సారించాలని సూచించారు. ప్రపంచంలోనే అత్యంత సమృద్ధిగా నాణేలు దక్షిణ భారత్‌లో ఉన్నాయని చెప్పారు. చూడటానికి చిన్నగా ఉన్నా పరిశీలించి చూస్తే ఒక నాణెంపై చిన్న ప్రపంచమే కనిపిస్తుందని పేర్కొన్నారు. శాతవాహనులు, ఇక్ష్వాకులు తమ వాణిజ్య నెట్‌వర్క్‌ను నాణేల ద్వారానే విస్తరించారని తెలిపారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్‌లో ఉంచిన పురాతన నాణేలను ఆయన పరిశీలించారు. సదస్సులో రాష్ట్ర వారసత్వ శాఖ సంచాలకుడు ఆచార్య అర్జున్‌రావు, ఎన్‌ఎస్‌ఐ ఛైర్మన్ డాక్టర్ డి.రాజారెడ్డి, జనరల్ సెక్రటరీలు పీఎన్‌సింగ్, బింద దత్తాత్రేయ, డిప్యూటీ డైరెక్టర్లు నాగరాజు, రాములునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మెస్సీ ఈవెంట్ కు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదు

- మొదటి పేజి తరువాయి

నిర్వహిస్తోందని, ప్రభుత్వం కేవలం అవసరమైన సహకారం మాత్రమే అందిస్తోందని ఆయన తెలిపారు. అంతర్జాతీయ స్థాయి క్రీడాకారుడు నగరానికి వస్తున్నందున, రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని రేవంత్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమానికి తాను కూడా ఒక అతిథిగా మాత్రమే హాజరవుతున్నానని చెప్పారు. ఈ ఈవెంట్‌కు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు ఆయన వెల్లడించారు. దిల్లీలో కలిసిన ప్రముఖులను కూడా ఈ కార్యక్రమానికి రావాలని కోరినట్లు తెలిపారు.'మెస్సీ గోట్ ఇండియా టూర్'లో భాగంగా ఈ నెల 13న మెస్సీ హైదరాబాద్ రానున్నారు. ఉప్పల్ స్టేడియంలో జరిగే ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో ఆయన పాల్గొంటారు. ఈ మ్యాచ్‌లో మెస్సీతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, పలువురు అంతర్జాతీయ క్రీడాకారులు కూడా రెండు జట్లుగా విడిపోయి ఆడనున్నారు. మెస్సీ పర్యటన నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

## అమిత్ షా ఆందోళనగా కనిపించారు, చేతులు కూడా వణికాయి: రాహుల్ గాంధీ

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నిన్న ఆందోళనగా కనిపించారని, ఆయన ఉపయోగించిన భాష కూడా సరిగా లేదని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ అన్నారు. ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభలో జరిగిన చర్చలో అమిత్ షా నిన్న మాట్లాడిన విషయం తెలిసిందే. ఆయన ప్రసంగంపై ఈరోజు రాహుల్ గాంధీ మాట్లాడుతూ, అమిత్ షా నిన్న కంగారుగా కనిపించారని అన్నారు.ప్రసంగం సమయంలో అమిత్ షా చేతులు కూడా వణుకుతూ కనిపించాయని, ఏ ప్రశ్నకు ఆయన నేరుగా సమాధానం చెప్పలేదని విమర్శించారు. తాను మాట్లాడిన వాటికి వేటికీ ఆధారం చూపించలేదని అన్నారు. మీడియా ముందు తాను చేసిన వ్యాఖ్యలన్నింటినీ పార్లమెంటులో చర్చిద్దామని ఆయనకు సవాల్ విసిరినప్పటికీ ఆయన నుంచి సమాధానం రాలేదని అన్నారు.

**రాహుల్ గాంధీపై కేంద్రమంత్రి విమర్శలు**

పార్లమెంటులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మాట్లాడుతున్నప్పుడల్లా రాహుల్ గాంధీ బయటకు వెళ్లిపోతారని కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ విమర్శించారు. రాహుల్ గాంధీ హిట్ అండ్ రన్ ఫార్ములాను అనుసరిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఆయన దృష్టిలో ప్రజాస్వామ్యం అంటే ఇదేనేమో అని చురక అంటించారు. భవిష్యత్తులో ఆయన తన అలవాటును మానుకుంటారని ఆశిస్తున్నట్లు తెలిపారు.

# లోయలో పడ్డ యాసిడ్ లారీ..

● డ్రైవర్ మృతి...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ,డిసెంబర్ 11,**ములకలపల్లి : మండలంలో రాజుపేట పాములేరు వాగు సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అర్ధరాత్రి వేళ హైడ్రోక్లోరిక్ యాసిడ్ లోడ్తో వెళ్తున్న భారీ లారీ అదుపుతప్పి లోయలో పడిపోవడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో లారీ క్యాబిన్లోనే చిక్కుకుపోయిన డ్రైవర్ మృతి చెందినట్టు గుర్తించారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాకినాడ నుంచి పాల్వంచ వైపు వెళ్తున్న హైడ్రో క్లోరిక్ యాసిడ్ లారీ అర్ధరాత్రి సమయంలో ములకలపల్లి సమీపం లోని పాములేరు వాగు బ్రిడ్జి వద్ద అదుపుతప్పి ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న లోయలోకి దూసుకెళ్లింది. ప్రమాద తీవ్రతకు లారీ క్యాబిన్ నుజ్జునుజ్జయింది. దీంతో దాదాపు 8 గంటల పాటు రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు, పోలీసులు స్పందించి ఫైర్ (రెస్క్యూ టీంకు సమాచారం అందించారు. లోయలో పడటం లారీలో ప్రమాదకరమైన యాసిడ్ ఉండటంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. సుమారు 8 గంటల పాటు రెస్క్యూ టీం శ్రమించి లారీని వెలికితీసే ప్రయత్నం చేసింది. ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ క్యాబిన్లో నే ఇరుక్కుపోయారు. రెస్క్యూ సిబ్బంది ఎంత ప్రయత్నించినప్పటికీ, లారీ నుజ్జునుజ్జు కావడంతో డైవరు ప్రాణాలతో కాపాడలేక పోయారు. చివరకు అతడు మృతి చెందినట్లు అధికారులు ధ్రువీకరించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల కారణాలు డ్రైవర్ నిద్రమత్తు, అతివేగం, లేదా సాంకేతిక లోపమా అనేది తెలియాల్సి ఉంది. లారీలోని యాసిడ్ లీకేజీ కారణంగా పరిసర ప్రాంతాలకు ఇబ్బంది కలగకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

# ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),డిసెంబర్ 11,**భద్రాచలం నియోజకవర్గం లోని భద్రాచలం గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు కల్పించిన సదుపాయాలు, ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. గురువారం భద్రాచలం పట్టణంలో గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ జరుగుతున్న పోలింగ్ కేంద్రాలు బి ఈ డి కాలేజ్, నన్నపనేని హై స్కూల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పీజీ కళాశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైనదని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరుగుతున్నట్లు ఆయన అన్నారు. ఉదయం నుంచే ఓటర్లలో చైతన్యం వెల్లివిరుస్తున్నదని, అధిక సంఖ్యలో ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లో బారులు తీరి ఉన్నారని, ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా తమ ఓటు హక్కు వినియోగించు కునేందుకు పోలింగ్ కేంద్రాలకు తరలివస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. మధ్యాహ్నం 1:00 గంట వరకు మాత్రమే సమయం ఉన్నదని, ఓటర్లు సమయం మించిపోయే వరకు వేచి ఉండకుండా ముందుగానే పోలింగ్ కేంద్రాలకు విచ్చేసి వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన ఓటర్లకు సూచించారు. అనంతరం ఓటింగ్ ప్రక్రియ ఎలా జరుగుతున్నదని పోలింగ్ సిబ్బందిని అడిగి తెలుసుకుని, ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా త్వరగా ఓటు వేయించి పంపించాలని, వయోవృద్ధులు, వికలాంగులకు వాలంటీర్ సహాయంతో ఓట్లు వేయించాలని సిబ్బందికి సూచించారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల కొరకు ఏర్పాటుచేసిన వసతి సౌకర్యాల గురించి ఓటర్లను అడిగి తెలుసుకున్నారు.

భద్రాచలంలో గురువారం జరిగిన గ్రామపంచాయతీ పోలింగ్ ప్రక్రియలో పాల్గొన్న పోలింగ్ సిబ్బంది సహకారంతో ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియ ప్రారంభించి ముగించడం జరిగిందని, 60 పోలింగ్ స్టేషన్లలో విధులు నిర్వహించిన పిఓలు, ఓపిఓలు, రూట్ ఆఫీసర్లు మరియు ఇతర సిబ్బంది బాధ్యతతో తమకు అప్పగించిన పనులను సమర్థవంతంగా నిర్వహించడంతో పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగిందని, ఓటర్లు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి రావడం సిబ్బందికి సహకారం అందించి వారి యొక్క ఓటు హక్కు వినియోగించుకున్నారని, పోలింగ్ సామాగ్రి పంపిణీ సందర్భంగా పోలింగ్ విధులలో పాల్గొనే అధికారులు వారి సిబ్బందిని తీసుకుని సకాలంలో వివిధ పోలింగ్ స్టేషనులకు సురక్షితంగా చేరుకొని అన్ని ఏర్పాట్లు చేసుకొని, సమయాన్నికూలంగా ఓటింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించి తిరిగి కౌటింగ్ కేంద్రాలకు తీసుకొని రావడానికి సహకరించిన వివిధ పోలింగ్ స్టేషన్లోని వార్డు ప్రజలకు మరియు పోలింగ్ ఏజెంట్లకు అలాగే ప్రత్యేక రక్షణ కల్పించిన పోలీసులకు, సామాగ్రి తరలించడానికి తిరిగి తీసుకోని రావడానికి అహర్నిశలు పనిచేసిన గ్రామపంచాయతీ సిబ్బందికి, వాలంటీర్స్ అందరికీ పేరుపేరునా అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎంపీడీవో నారాయణ, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, జి పి ఈ ఓ శ్రీనివాస్ మరియు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బక్క వజ్రమ్మ



**సి కె న్యూస్ డిసెంబర్ 11 గురువారం గురువారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**స్థానిక ధర్మసాగర్ గ్రామంలో బక్క వజ్రమ్మ విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడమైనది. బక్క వజ్రమ్మ మాట్లాడుతూ నేను స్థానిక ధర్మసాగర్ నివాసిని నేను ఉద్యోగ రీత్యా వెళ్లాను రిటైర్మెంట్ అయినాను నా భర్త కొట్టే మాణిక్యం.నా పిల్లలు నేను పూర్తిగా ధర్మసాగర్ గ్రామంలో నివసిస్తూ ఉన్నాను.ధర్మసాగర్ లో పెండింగ్ లో ఉన్న వీధిలైట్లు, మురుగు కాలువలు, మరుగుదొడ్లు, వృద్ధాప్య వికలాంగుల పెన్షన్ల కొరకు నేను కష్టపడతాను గృహ నిర్మాణం లేకుండా ఉన్నటువంటి పేద ప్రజల కు ఇందిరమ్మ ఇండ్లు వచ్చే విధంగా తోడ్పాటు చేస్తానని హామీ ఇస్తున్నాను .ప్రభుత్వం ఏ పార్టీ ఉన్న వచ్చే ధర్మసాగర్ గ్రామపంచాయతీ ఫండ్స్ రాకపోయినా నా సొంత డబ్బులతో ఊరి కొరకు సేవ చేస్తానని మీ అమూల్యమైన ఓటు నా లేడీస్ బ్యాగుకు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తారని ఆశిస్తున్నాను మీ అందరికీ నా ధన్యవాదాలు అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

# తన స్వగ్రామం సింగారం లో కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి



**సి కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:**ఆత్మకూరు (ఎం), యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం సింగారం గ్రామంలో కుటుంబసమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ కొప్పుల హరిదీప్ రెడ్డి.అనంతరం ఆయన మాట్లాడుతూ..ప్రజాస్వామ్యానికి ఓటు పునాది వంటిది ఓటు హక్కును పొందడం...వినియోగించుకోవడంప్రతి పౌరుని బాధ్యత.. ఓటు చాలా ప్రాముఖ్యమైనది,విలువైనది. ఓటు రాజ్యాంగం కలిపించిన హక్కు కావున అందరూ ఓటును సకాలంలో వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కొప్పుల నారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు పల్లెర్ల సత్యనారాయణ, కొప్పుల ప్రకాష్ రెడ్డి, పల్లెర్ల వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# దూసుకెళ్తునా ప్రచారం....

జానంపేట గ్రామం సర్పంచ్ అభ్యర్థి ఈ రాముడు...



శ్రీరంగాపూర్ మండలం **డిసెంబర్/11(సి కే న్యూస్)**శ్రీరంగాపూర్ మండలం జానంపేట గ్రామం ప్రచారంలో దూసుకెళ్తున్న సర్పంచ్ అభ్యర్థి ఈ రాముడు గెలుపే కాయం గ్రామానికి సేవ చేసే అవకాశం ఇవ్వాలని, గెలిసిన వెంటనే యువతకు క్రీడ మైదానం కోసం కృషి చేస్తానని, తాగు నీటి సమస్యకాని, తీరస్తాను అని జానపేట ప్రజలు నాపైన ఆదరణ చూపి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపిస్తారని ఈ రాముడు తెలిపారు.

# గెలుపే లక్ష్యంగా దూసుకుపోతున్న బానోత్ అనూష

**పొంగులేటి ఆశీర్వాదంతో గెలిచి తీరుతాం అభివృద్ధి కొనసాగిస్తాం...**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చుంచుపల్లి ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 11,**చుంచుపల్లి మండలం గౌతంపూర్ గ్రామపంచాయతీలో రెండో విడత పంచాయతీ ఎన్నికలు ఊపందుకున్నాయి 40 సంవత్సరాల సీనియర్ కాంగ్రెస్ నాయకులు చందు నాయక్ కుమార్తె కుమారి బానోత్ అనూష సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో నిలిచారు విద్యావంతురాలైన అనూష తండ్రి ఆశయాన్ని నెరవేర్చాలని సంకల్పంతో సర్పంచ్ అభ్యర్థిగా మంత్రి పొంగులేటి ఆశీర్వాదంతో బరిలోకి దిగారు. కుమారి అనుష మీడియాతో మాట్లాడుతూ ప్రజా సేవ చేసే అదృష్టం కాంగ్రెస్ పార్టీ ద్వారా నాకు లభించిందని అట్టి అవకాశాన్ని సద్వినియోగపరచుకుంటానని ప్రతి గడపగడపకు తిరుగుతూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారని సానుకూలంగా కాంగ్రెస్ వైపు గౌతమ్ పూర్ ప్రజలు. యువ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని స్పష్టంగా అర్థం అవుతుందని కచ్చితంగా గౌతమ్ పూర్ కాంగ్రెస్ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు గురువారం ఇంటింటి ప్రచారంలో బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు విస్తృతంగా కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించిన గౌతమ్ పూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని కుమారి అనూష ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్ రసూల్. పొన్నాల నారాయణ. భూక్య చందర్. భూక్య పద్మావతి ఎడపల్లి అనిత. కొల్లిపాక సత్యనారాయణ. సౌమ్య. నీల. చందులాల్. ఆఫ్రిన్. బన్నీ. కాంగ్రెస్ సీనియర్ నాయకులు గౌతమ్ పూర్ ఇన్చార్జి తలుగు అనిల్ సుబ్బారెడ్డి అబ్బులు కాంపెల్లి శీను గోపి కుమార్ రవీందర్ శంకర్ కరుణాకర్ నరసయ్య శీను రాధాకృష్ణ భీముడు తదితర కాంగ్రెస్ అభిమానులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మండల పరిషత్ బాలికల పాఠశాలలో తృటిలో తప్పిన పెను ప్రమాదం



**డిసెంబర్ (11) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ సంగారెడ్డి జిల్లా:**నారాయణఖేడ్ పట్టణం మండల పరిషత్ బాలికల పాఠశాలలో తరగతి గది పై పెచ్చులు ఊడి విద్యార్థులపై పడిన ఘటన ఈ ప్రమాదంలో 5 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలు, పాత భవనానికి మరమ్మత్తులు చేపట్టిన కొన్ని రోజులకే పెచ్చులుడిపడడం నాణ్యత లోపం వల్లనే ఈ సంఘటన జరిగినట్లు పలువురు ఆరోపిస్తున్నారు.. ఇందోలు స్కూల్ హెడమాస్టర్ పి.రత్నవేణి మాట్లాడుతూ పాత బిల్డింగ్ గులాగోటి కొత్త బిల్డింగ్ నిర్మించాలని కోరారు.

# వలిగొండ పట్టణం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పలుసం రమేష్ కు ఓటు వేయండి.



● జాజుల శ్రీనివాస్ గౌడ్

● (బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు)

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 11.**బడుగు బలహీన వర్గాలు, ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీలు బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పలుసం రమేష కత్తెర గుర్తుకు ఓటేస్తే వలిగొండ ప్రజలు గెలుస్తారని ప్రజలే సర్పంచి అవుతారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం సాయంత్రం వలిగొండ రాజీవ్ చౌరస్తాలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. వలిగొండలో సర్పంచ్ ఎన్నికలు ఆధిపత్యానికి ఆత్మ గౌరవానికి, ధర్మానికి అధర్మానికి న్యాయానికి అన్యాయానికి మధ్య జరుగుతున్న పోరాటమన్నారు.

అధిపత్య పెత్తందారి వర్గానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. వలిగొండలో భూములు దానం చేశామని పదేపదే తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారని, వీళ్లకు వందల ఎకరాలు ఎక్కడి నుంచి వచ్చాయని, ఎవరి భూమిని ఎవరికి పంచారని ప్రశ్నించారు. దేవుడు సృష్టించిన భూమి ఎవడి సొత్తు కాదన్నారు. వలిగొండ ప్రజలు ఓటు అనే ఆయుధంతో దొర పెత్తనాన్ని పాతాళానికి తొక్కలని పిలుపునిచ్చారు. వలిగొండలో బిడ్డను సర్పంచ్ గా గెలిపిస్తే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి ఎమ్మెల్యేగా బీసీ అభ్యర్థిని గెలిపించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు.

బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి, మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్, సర్పంచ్ అభ్యర్థి పలుసం రమేష్, మాజీ ఎంపీటీసీ ఐటిపాముల జ్యోతి సత్యనారాయణ, సింగిల్ విండో మాజీ చైర్మన్ పబ్బు శ్రీనివాస్ గౌడ్, స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షులు కోడపర్తి బాలరాజు చారి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అప్రోచ్ యువజన నాయకులు బత్తిని శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రహీంఖాన్ పేట సర్పంచిగా సుదగాని కళావతి లింగయ్య గౌడ్ విజయం



**సి కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:**ఆత్మకూరు మండలంలోని రహీంఖాన్ పేట గ్రామంలో ప్రజలు సుధ గాని కళావతి లింగయ్య గౌడ్ ను ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించడం జరిగింది సర్పంచ్ బరిలో ఇద్దరూ నిల్వగా టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థి సుధ గాని కళావతి లింగయ్య గౌడ్ అత్యధికంగా ఓట్లు పోలవడంతో సర్పంచి పీఠాన్ని దక్కించుకున్నారు ఈ విజయం గ్రామ ప్రజలదిగా మమ్ములను టిఆర్ఎస్ బిజెపి మమ్ములను ఆశీర్వదించారు గ్రామ సేవలో ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను అని గ్రామంలో ప్రజలతో మమేకమై ఉంటాను అని గ్రామ ప్రజలకు ఎల్లవేళలా గ్రామాన్ని అభివృద్ధి చేస్తాను అని హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసినారు

# ఉంగరం గుర్తుపై, ఓటు మీ బాధ్యత, అభివృద్ధి నా బాధ్యత, సర్పంచ్ అభ్యర్థి-కొండి మల్లేశం



**డిసెంబర్ 11 (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండలం పొలంపల్లి గ్రామానికి చెందిన, కొండి మల్లేశం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్న నన్ను, ఉంగరం గుర్తుకు ఓటేద్దాం మన గ్రామాన్ని అభివృద్ధిని చేసుకుందాం, పోలంపల్లి గ్రామ ప్రజలకు అక్కాచెల్లెండ్ల కు అన్నాదమ్ములకు యువతకు నమస్కరిస్తూన్న, సర్పంచ్ బరిలో ఉన్న నన్ను ఉంగరం గుర్తుకు ఓటేయండి, గ్రామంలో ఉన్న ముఖ్యమైన సమస్యలు ఉన్నాయి నీటి సమస్య పరిశుభ్రత పై శ్రద్ధ చూపుత ఇందుకుగాను ప్రణాళిక తయారు చేసి ఇంటింటికి మంచినీరు మరియు పరిశుభ్రత అందిస్తానని అదే విధంగా యువతకు ఉపాది మార్గాలను చూపిస్తానని మరియు గ్రామ చౌరస్తా వద్ద మహిళలు రాత్రిపూట బస్సు దిగి రావడానికి బయపడుతున్నారు కావున అక్కడ హైమాస్ట్ లైట్ వేయించి అక్కడ ఒక సీసీ కెమెరా ఏర్పాటు చేస్తా అలానే గ్రామంలో మెయిన్ చౌరస్తాల వద్ద కూడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానాని హమి ఇస్తున్నాను,అలానే అర్హులైన అందరికీ పింఛన్లు వచ్చేలా, కృషి చేస్తాను, వారు తెలిపారు,

# మనస్థాపం చెంది వ్యక్తి ఆత్మ హత్య



**డిసెంబర్ 11 (సీ కే న్యూస్) చేగుంట:**మాసాయిపేట గ్రామానికి చెందిన బొందిలి లక్ష్మణ్ గౌడ్ వయస్సు (55) తండ్రి నర్సాగౌడ్, లక్ష్మణ్ గౌడ్ గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఉండడంతో హాస్పిటల్లో చూపించుకున్నప్పటికీ అతనికి ఆరోగ్యం తగ్గక పోవడంతో తరచు హాస్పిటల్ కి, తిరిగి తిరిగి తిరిగి మనస్థాపము చెంది బుధవారం రాత్రి తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు, ఈ విషయంలో మృతిని చిన్న కొడుకు దుర్గాప్రసాద్ గౌడ్ ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్ఐ చైతన్య కుమార్ రెడ్డి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు,

# ఎమ్మెల్యే సహకారంతో పంచాయతీని అభివృద్ధి చేస్తా





- బొజ్జ తండా గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ధరావత్ కైక

**సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాతిరాం నాయక్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలంలోని బొజ్జ తండా గ్రామపంచాయతీ ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ధరావత్ కైక అన్నారు. జూలూరుపాడు మండలం బొజ్జ తండా గ్రామం కాంగ్రెస్ గ్రామ సర్పంచి అభ్యర్థిగా బరిలో ఉన్న ఆమె ప్రచారం నిర్వహించారు. తనకు అవకాశమిస్తే గ్రామ ప్రజల సహకారంతో బోజ్యా తండా ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దానని తెలిపారు. మూడో విడత డిసెంబర్ 17న, జరిగే ఎలక్షన్లలో తనకు ఉంగరం గుర్తును కేటాయించారని, ఉంగరం గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె గ్రామ ప్రజలను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. నిరుపేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో, వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి , మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ ఆశీర్వాదంతో గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్ కాంగ్రెస్ నాయకులు వాంకుడోత్ కిషన్ ధరావత్ కాశిరాం జిల్లా నాయక్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# కేసీఆర్ పాలనలో పల్లెలు పచ్చగా ఉన్నాయి.

- రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే.
- రుద్రంపూర్ గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో కాపు సీతాలక్ష్మి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చుంచుపల్లి ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 11,**బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ రుద్రంపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గుమ్మడి దివ్యను గెలిపించాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి పిలుపునిచ్చారు. గురువారం రుద్రంపూర్ గ్రామపంచాయతీలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రచారం చేపట్టారు. టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గుమ్మడి దివ్య కత్తెర గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పదేళ్లపాటు కేసీఆర్ అందించిన అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించారు. కేసీఆర్ పాలనతోనే తెలంగాణ సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని చెప్పారు. కెసిఆర్ హయాంలో పల్లెలు పచ్చగా వెలిగాయని, రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందని తెలిపారు. 6 గ్యారంటీలు, 420 హామీలిచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని కోరారు. ఈ ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు యాకయ్య, మాజీ కౌన్సిలర్ ప్రసాద్, మాజీ సర్పంచ్ గుమ్మడి సాగర్, నాయకులు మునీర్, శేఖర్, షరీఫ్, శంకర్, షణ్ముఖ సాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ వెంకటేష్ ను గెలిపించండి గ్రామ అభివృద్ధిని చేసే బాధ్యత నాది ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 11.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని దుపెల్లి గ్రామం సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బీసు వెంకటయ్య సర్పంచ్ గా పోటీ చేసినారు ప్రచారంలో భాగంగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు బిర్ల ఐలయ్య ముఖ్య అతిథులుగా హాజరై కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి బీసు వెంకటయ్య ఫుట్బాల్ గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించి నాకు బహుమతిగా ఇస్తే మీ గ్రామానికి అన్ని విధాలుగా అభివృద్ధి చేసే బాధ్యత నాది అని గ్రామ ప్రజలకు ఓటర్లకు బీర్ల ఐలయ్య వాగ్దానం చేసినారు.

అభ్యర్థి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటానని గ్రామ సమక్షంలోనే నిధులు తీసుకొచ్చి అభివృద్ధి అన్ని విధాలుగా చేసుకుందామని ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి దయచేసి నన్ను ఆశీర్వదించగలరని మాట్లాడినారు.

# రమేష్ కు ఓటేస్తే వలిగొండ ప్రజలు గెలిచినట్టు... మీరే సర్పంచ్.

**వలిగొండ టౌన్,సీ కే న్యూస్ :**
జాజుల శ్రీనివాస్ గౌడ్
(బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు)
బడుగు బలహీన వర్గాలు, ఎస్సీ ,ఎస్టీ, మైనార్టీలు బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పలుసం రమేష కత్తెర గుర్తుకు ఓటేస్తే వలిగొండ ప్రజలు గెలుస్తారని ప్రజలే సర్పంచి అవుతారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.
గురువారం సాయంత్రం వలిగొండ రాజీవ్ చౌరస్తాలో జరిగిన సమావేశంలో మాట్లాడారు.
వలిగొండలో సర్పంచ్ ఎన్నికలు ఆధిపత్యానికి ఆత్మ గౌరవానికి, ధర్మానికి అధర్మానికి న్యాయానికి అన్యాయానికి మధ్య జరుగుతున్న పోరాటమన్నారు.
అధిపత్య పెత్తందారి వర్గానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.
వలిగొండలో భూములు దానం చేశామని పదేపదే తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారని, వీళ్లకు వందల ఎకరాలు ఎక్కడి నుంచి వచ్చాయని, ఎవరి భూమిని ఎవరికి పంచారని ప్రశ్నించారు. దేవుడు సృష్టించిన భూమి ఎవడి సొత్తు కాదన్నారు.
వలిగొండ ప్రజలు ఓటు అనే ఆయుధంతో దొర పెత్తనాన్ని పాతాళానికి తొక్కలని పిలుపునిచ్చారు.
వలిగొండలో బిడ్డను సర్పంచ్ గా గెలిపిస్తే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి ఎమ్మెల్యేగా బీసీ అభ్యర్థిని గెలిపించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు.
బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి, మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్, సర్పంచ్ అభ్యర్థి పలుసం రమేష్, మాజీ ఎంపీటీసీ ఐటిపాముల జ్యోతి సత్యనారాయణ, సింగిల్ విండో మాజీ చైర్మన్ పబ్బు శ్రీనివాస్ గౌడ్, స్వర్ణకారుల సంఘం జిల్లా అధ్యక్షులు కోడపర్తి బాలరాజు చారి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అప్రోచ్ యువజన నాయకులు బత్తిని శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# గెలుపే లక్ష్యంగా దూసుకువెళ్తున్న జ్యోతి

- ధన్బాద్ ఆడబిడ్డని ఆశీర్వదించండి
- బిఆర్ఎస్ పార్టీ ధన్బాద్ సర్పంచ్ అభ్యర్థి జ్యోతి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చుంచుపల్లి ప్రతినిధి, ( సాయి కౌశిక్), డిసెంబర్ 11,**ధన్బాద్ గ్రామ పంచాయతీ బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విద్యావంతురాలు గుగులోత్ జ్యోతి. బి .కమ్ , ఉంగరం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థి. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి జ్యోతి మాట్లాడుతూ నా భర్త రాందాస్ నాయక్ గతంలో ఐదు సంవత్సరాలుగా సర్పంచ్ గా కొనసాగి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని కొత్తగా పంచాయతీ భవనము కట్టించడం జరిగిందని బిఆర్ఎస్ పార్టీ హయాంలో రాష్ట్రం పంచాయతీలు తండాలు అభివృద్ధి చెందినయని ప్రతి మారుమూల గ్రామంలో సైతం రోడ్లు వేసిన ఘనత చరిత్ర ఒక బీఆర్ఎస్ పార్టీకి మాత్రమేనని నన్ను గెలిపించండి మీ ఊరి ఆడబిడ్డగా సేవ చేసే భాగ్యాన్ని కలిగించమని ఓటర్లను అభ్యర్థిస్తున్న జ్యోతి. రేషన్ కార్డులు లేనివారికి నన్ను గెలిపిస్తే రేషన్ కార్డులు గెలిచినాక ఇప్పిస్తానని పంచాయతీలో ఎవరికి ఏ కష్టమొచ్చినా వారికి అండగా నేను నా కుటుంబం ఉంటుందని వారు అన్నారు.

# బ్యాట్ గుర్తుపై ఓటు వేసి ధనలక్ష్మి లింగస్వామి ని గెలిపించండి నరసాపురం గ్రామని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా.

ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 11.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తరపున గ్రామ సర్పంచి అభ్యర్థిగా ధనలక్ష్మి లింగస్వామి పోటీ చేసినారు.
ప్రచారంలో భాగంగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య పాల్గొని మాట్లాడుతూ.

గ్రామ అభివృద్ధి ముందుకు సాగాలంటే సర్పంచ్ అభ్యర్థి ధనలక్ష్మి లింగస్వామి వారి గుర్తు బ్యాట్ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించి గెలిపించగలరని మాట్లాడినారు.

అభ్యర్థి మాట్లాడుతూ మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుపై వేసి గెలిపించాలని ఎమ్మెల్యే ద్వారా ఎంపీ ద్వారా నిధులు తీసుకొచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటానని బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ మాట్లాడినారు.


# నేను మీలో మీలో ఒకడిని..ఆలోచించి ఉంగరం గుర్తుకు ఓటేస్తే..



- అభివృద్ధి మీ ఇంటి నుంచే మొదలు..
- వెంగన్నపాలెం గ్రామపంచాయతీ అభ్యర్థి మృదుస్వభావి ఆంగోతు రామారావు అభ్యర్థన
- ఆదమరిస్తే అవతల గొంతు లేవని స్థితి.. నేను గెలిస్తే మీరు గెలిచినట్లే
- అభివృద్ధా.. ప్రగల్భలా అంతా మీ చేతుల్లోనే.. ప్రచారంలో రామారావు మనసు మాటకు జేజేలు పలుకుతున్న గ్రామస్తులు

**సి కె న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాథిరాం నాయక్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలం లోని ఎంగిన పాలెం గ్రామపంచాయతీ ఇండిపెండెంట్ సర్పంచి అభ్యర్థిగా రామారావు నేను మీలో ఒకడిని.. ప్రగల్బాలు పలికి అది చేస్తాను ఇది చేస్తాను అని స్వలాభం చూసుకునే మనస్తత్వం నాది కాదు. మాటిచ్చి మడమ తిప్పే నైజం ఎంత మాత్రం నేను కాదు అని వెంగన్నపాలెం గ్రామ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి రామారావు గ్రామస్థులకు విజ్ఞప్తి చేశారు. వెంగన్నపాలెం గ్రామస్తులు తమ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుపై వేసి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్థిక బలంతో అండ చూపించి అందలం ఎక్కాలనుకుంటుంటున్న అభ్యర్థి ఒక వైపు ఉన్నారని.. గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ఆకాంక్షించే మీ వైపు నేనున్నానని వెంగన్నపాలెం గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఉంగరం గుర్తు అభ్యర్థి రామారావు గ్రామస్తులను పేరుపేరునా వేడుకున్నారు. నేను గ్రామ అభివృద్ధికై పాటుపడేందుకు నా ప్రాణాలను సైతం అర్పించేందుకు సిద్ధంగా ఉన్నానని.. కానీ అవతలి ప్రత్యర్థి వ్యక్తి ఆర్థిక బలం అండతో తన సొంత లాభం కోసం గ్రామస్థులను మాయ చేస్తూ మభ్యపెడుతున్నాడని కాబోయే వెంగన్నపాలెం సర్పంచ్ అభ్యర్థి రామారావు ఆరోపించారు. ఒక్కసారి వెంగన్నపాలెం గ్రామస్తులు ఆలోచించి ఓటు వేస్తే అభివృద్ధి మీ ఇంటి ముందే ఉంచుతానని గ్రామ సర్పంచ్ ఉంగరం అభ్యర్థి గ్రామస్తులను వేడుకున్నారు. అవతలి వ్యక్తి ఓటు వేయాలని ఆజ్ఞాపిస్తున్నాడో.. మీలో ఒకడిని నేను వేడుకుంటున్నానో అని ఒక్కసారి ఆలోచించండి. విజ్ఞులు ఆలోచిస్తే విజయం, అభివృద్ధి మనదే అని నమ్ముతున్నానని వెంగన్నపాలెం గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని రామారావు విజ్ఞప్తి చేశారు.

# ఒక్క రోజు ఇచ్చే డబ్బు, ఐదు సంవత్సరాల భవిష్యత్తును దోచుకుంటుంది.




**సి కే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి. బాదావత్ హాథిరాం నాయక్** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలం ఓటు పవిత్రమైన హకు. దానిని డబ్బుకు అమ్మకండి. ఒక్క సారీ తీసుకున్న మద్యం – ఐదేళ్లు మన సమస్యలు ఎవ్వరూ చూడరు. మీ ఓటు మీ గౌరవం.. ప్రలోభాల కోసం గౌరవాన్ని అమ్మకండి. మంచి నాయకుడిని ఎన్నుకోవడం బాధ్యత.. డబ్బు తీసుకోవడం బానిసత్వం. నేడు ఇచ్చే రూ. 500 కోసం భవిష్యత్తుని ప్రమాదంలో పెట్టకండి.
నిజమైన అభివృద్ధి కోసం ఓటు వేయండి.. నోట్ల కోసం కాదు. ప్రలోభాలు ఇచ్చే వాళ్లపై నమ్మకం పెట్టవద్దు, ప్రజల కోసం పనిచేసేవారినే ఎంచుకోండి. ఓటు డబ్బుకు కాదు, విలువలకు వేయండి. మీ ఓటు మీ ఆయుధం.. దానిని ఎవరి చేతూ కొనిపోనివ్వకండి.

# కత్తెర గుర్తుపై ఓటు వేసి ఒకసారి ఆశీర్వదించండి టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి. కనికారపు రాము.

**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 11.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని గోకారం గ్రామ సర్పంచి అభ్యర్థిగా టిఆర్ఎస్ పార్టీ తరపున కనికారపు రాము పోటీ చేసినారు.
ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వేయమని ఓటర్లను కలుసుకున్నానని. యువకులు మార్పు కోరుకుంటున్నారని సర్పంచిగా నన్ను గెలిపిస్తే గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని.
ప్రజలకు అందుబాటులో ఉంటానని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధిని అన్ని విధాలుగా గ్రామ శాఖ ద్వారా నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని మీడియా ద్వారా వాగ్దానం చేసినారు.




# యువత మార్పు కోరుకుంటుంది కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించండి గ్రామ అభివృద్ధికి పాటుపడుతూ.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబరు 11.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ముద్దాపురం గ్రామం సర్పంచ్ అభ్యర్థిగా స్వతంత్ర అభ్యర్థి సూది అనూష రాజశేఖర్ రెడ్డి ప్రచారంలో భాగంగా ఇంటింటికి గడపకు తిరుగుతూ.ఒకసారి ఓటు వేసి సర్పంచిగా అవకాశం కల్పించాలని.
గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని యువకులు మార్పు కోరుకుంటున్నారని.
యువత మేల్కొనాలని గ్రామాన్ని నా సొంత నిధులు తోపాటు ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని వాగ్దానం చేస్తూ.
కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను ఓటర్లను గ్రామ పెద్దలను వేడుకున్నారు.

## ఎన్ హెచ్ (44) రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**డిసెంబర్ 11 (సి కే న్యూస్) చేగుంట:**చేగుంట హైవే ఎన్ హెచ్ 44 రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరో యువకునికి తీవ్రంగా గాయాలు,వివరాల ప్రకారం చేగుంట మండలం రెడ్డిపల్లి బైపాస్ వద్ద గురువారం సాయంత్రం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన అఖిల్(19), దుర్గాప్రసాద్ బైక్‌పై వెళ్తుండగా బైపాస్ వద్ద ప్రమాదం జరిగింది. అయితే వీరిని ఏదైనా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి ఉండొచ్చని స్థానికులు భావిస్తున్నారు. ఈ ప్రమాదంలో అఖిల్ అక్కడికక్కడే మృతి చెందగా దుర్గాప్రసాద్ తీవ్రంగా గాయపడడంతో హైదరాబాద్ రష్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న చేగుంట ఎస్ఐ చైతన్యకుమార్‌రెడ్డి కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## ఓటు వేసి ఒకసారి అవకాశం ఇవ్వండి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 11.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తరఫున గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా సలిగంజి పృథ్వి సర్పంచ్ గా పోటీ చేసినారు.

గ్రామంలోని అన్ని వార్డులలో తిరుగుతూ ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ మీడియాతో మాట్లాడినారు.

ఒకసారి నాకు అవకాశం ఇచ్చి గ్రామ ప్రజలు కత్తెర గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించగలరని.

ఐదు సంవత్సరాలు మీకు అందుబాటులో ఉంటానని గ్రామ అభివృద్ధికి తోడ్పడతానని కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరినారు.

ఎమ్మెల్యే ద్వారా ఎంపీ ద్వారా నిధులు తెచ్చి గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని మీడియాతో మాట్లాడినారు.

## ఒకసారి అవకాశం ఇవ్వండి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా.

ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 11.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని లింగరాజుపల్లి గ్రామంలో ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని గ్రామ కాంగ్రెస్ పార్టీ తరఫున గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బోడిగే నరసింహ గుర్తు ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని మీ గ్రామానికి కావలసిన నిధులు కేటాయించి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దే బాధ్యత నాది అని

ఒకసారి ఉంగరం పై ఓటు వేసి ఆశీర్వదించి బొడిగె నరసింహను గెలిపించాలని ఎమ్మెల్యే మాట్లాడినారు. అభ్యర్థి మాట్లాడుతూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ఎమ్మెల్యే ద్వారా నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని గ్రామ ఓటర్ల కు వాగ్దానం చేసినారు.

## పల్లెర్ల సర్పంచిగా , తండ మంజుల నరసింహ గౌడ్ విజయం



**సీకే న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:**ఆత్మకూరు మండలంలో పల్లెర్ల గ్రామంలో ప్రజలు తండ మంజుల నరసింహ గౌడును ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించడం జరిగింది సర్పంచ్ బరిలో ఇద్దరు నిలువగా కాంగ్రెస్ బలపరిచిన తండా మంజుల నరసింహ గౌడ్ కు అత్యధికంగా ఓట్లు పోలవడంతో సర్పంచి పీఠాన్ని దక్కించుకున్నారు ఈ విజయం గ్రామ ప్రజలది గా మమ్ములను ఆశీర్వదించారు గ్రామ సేవలో ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను అని గ్రామంలో ప్రజలతో మమేకమై ఉంటాను అని గ్రామ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు

# నేను మీలో ఒకడిని..ఆలోచించి ఉంగరం గుర్తుకు ఓటేసి గెలిపించండి

- అభివృద్ధి మీ ఇంటి నుంచే మొదలు..
- వెంగన్నపాలెం గ్రామపంచాయతీ అభ్యర్థి మృదుస్వభావి ఆంగోతు రామారావు అభ్యర్థన
- ఆదమరిస్తే అవతల గొంతు లేవని స్థితి.. నేను గెలిస్తే మీరు గెలిచినట్లే
- అభివృద్ధా.. ప్రగల్బలా అంతా మీ చేతుల్లోనే.. ప్రచారంలో రామారావు మనసు మాటకు జేజేలు పలుకుతున్న గ్రామస్తులు



**సి కె న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాథిరాం నాయక్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలం లోని ఎంగిన పాలెం గ్రామపంచాయతీ ఇండిపెండెంట్ సర్పంచి అభ్యర్థిగా రామారావు నేను మీలో ఒకడిని.. ప్రగల్భాలు పలికి అది చేస్తాను ఇది చేస్తాను అని స్వలాభం చూసుకునే మనస్తత్వం నాది కాదు. మాటిచ్చి మడమ తిప్పే నైజం ఎంత మాత్రం నేను కాదు అని వెంగన్నపాలెం గ్రామ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి రామారావు గ్రామస్థులకు విజ్ఞప్తి చేశారు. వెంగన్నపాలెం గ్రామస్తులు తమ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుపై వేసి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్థిక బలంతో అండ చూపించి అందలం ఎక్కాలనుకుంటుంటున్న అభ్యర్థి ఒక వైపు ఉన్నారని.. గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ఆకాంక్షించే మీ వైపు నేనున్నానని వెంగన్నపాలెం గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఉంగరం గుర్తు అభ్యర్థి రామారావు గ్రామస్తులను పేరుపేరునా వేడుకున్నారు. నేను గ్రామ అభివృద్ధికై పాటుపడేందుకు నా ప్రాణాలను సైతం అర్పించేందుకు సిద్ధంగా ఉన్నానని.. కానీ అవతలి ప్రత్యర్థి వ్యక్తి ఆర్థిక బలం అండతో తన సొంత లాభం కోసం గ్రామస్థులను మాయ చేస్తూ మభ్యపెడుతున్నాడని కాబోయే వెంగన్నపాలెం సర్పంచ్ అభ్యర్థి రామారావు ఆరోపించారు. ఒక్కసారి వెంగన్నపాలెం గ్రామస్తులు ఆలోచించి ఓటు వేస్తే అభివృద్ధి మీ ఇంటి ముందే ఉంచుతానని గ్రామ సర్పంచ్ ఉంగరం అభ్యర్థి గ్రామస్తులను వేడుకున్నారు. అవతలి వ్యక్తి ఓటు వేయాలని ఆజ్ఞాపిస్తున్నాడో.. మీలో ఒకడిని నేను వేడుకుంటున్నానో అని ఒక్కసారి ఆలోచించండి. విజ్ఞులు ఆలోచిస్తే విజయం, అభివృద్ధి మనదే అని నమ్ముతున్నానని వెంగన్నపాలెం గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని రామారావు విజ్ఞప్తి చేశారు.

## మండల కేంద్రాన్ని అభివృద్ధి చేయాలన్నదే ప్రథమ లక్ష్యం



వెంగన్నపాలెం అభ్యర్థి యదల్లపల్లి శశికళ .
ప్రచారంలో దూసుకుపోతున్న "బ్యాట్ గుర్తు"



**సి కె న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాథిరాం నాయక్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలం వెంకన్నపాలెం గ్రామపంచాయతీ మండల కేంద్రాన్ని అన్నిహంగులతో అభివృద్ధి
చేయాలన్నదే తమ ముందున్న ప్రథమ లక్ష్యమని సర్పంచ్ అభ్యర్థి యదలపల్లి శశికళ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం ఊపు మీదుంది. ఇంటింటికి తిరుగుతూ 'బ్యాట్' గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాన్ని అభివృద్ధి చేయాలన్నదే తమ ముందున్న లక్ష్యమని, అందరిని కలుపుకుని అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజలు ఆశీర్వదించి బ్యాట్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్తించారు. ఈ కార్యక్రమంలో వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు, శిరంశెట్టి రామారావు, ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, దుద్దుకూరి నరసింహారావు, ,నరసింహారావు ,మాడుగుల నాగరాజు, కడియాల సత్యానారాయణ, వల్లోజి రమేష్ ,అన్వేష్ , ఎస్ కే చాంద్ పాషా , వెంకటప్పయ్య , పవన్, నాగరాజు, శీరంశెట్టి భూపతి రావు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో పంచాయతీని అభివృద్ధి చేస్తా

- గొల్లపల్లి గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గుగులోతు రజిత



**సీకే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి (వెంకటేష్),డిసెంబర్ 11,** ఇల్లందు నియోజకవర్గ టేకులపల్లి మండలంలోని గొల్ల పల్లి గ్రామపంచాయతీ ప్రజా సేవే లక్ష్యంగా పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గుగులోతు రజిత అన్నారు. గొల్లపల్లి గ్రామం కాంగ్రెస్ గ్రామ సర్పంచి అభ్యర్థిగా బరిలో ఉన్న ఆమె ప్రచారం నిర్వహించారు. తనకు అవకాశమిస్తే గ్రామ ప్రజల సహకారంతో గొల్లపల్లి గ్రామ పంచాయతీ ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దానని తెలిపారు. మూడో విడత డిసెంబర్ 17న, జరిగే ఎలక్షన్లలో తనకు బ్యాట్ గుర్తును కేటాయించారని, బ్యాట్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె గ్రామ ప్రజలను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. నిరుపేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య , ఇల్లందు ఆత్మ కమిటీ డైరెక్టర్ ధర్మేంద్ర గౌడ్ సహకారంతో గ్రామాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## తిమ్మినేనిపాలెం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బి ఆర్ యస్ అభ్యర్థి విజయం

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపియం బీజెపి పార్టీలు బలపర్చిన బి ఆర్ యస్ అభ్యర్థి కొమ్ము ప్రభు 137 ఓట్ల మెజారిటీతో సమీప కాంగ్రెస్ అభ్యర్థి కొమ్ము కోటేశ్వరరావు పై విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఓట్లు వేసిన గ్రామ ప్రజలకి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధి తన ముందు తక్షణ కర్తవ్యమని,గ్రామానికి అవసరమైన సదుపాయల కొరకు చిత్తశుద్ధితో పనిచేస్తానని ఆయన అన్నారు. తన విజయానికి సహకరించిన సి పి యం, బీజేపీ, బి ఆర్ యస్ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.



## పోతిరెడ్డిపల్లి సర్పంచిగా సత్యనారాయణ యాదవ్ విజయం



**సి కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:**ఆత్మకూరు మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ప్రజలు నాగుల సత్యనారాయణ యాదవ్ ను ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించడం జరిగింది సర్పంచ్ బరిలో ఇద్దరు నిలువగా కాంగ్రెస్ బలపరిచిన నాగుల సత్యనారాయణ యాదవ్ ను అత్యధికంగా ఓట్లు పోలవడంతో సర్పంచి పీఠాన్ని దక్కించుకున్నారు ఈ విజయం గ్రామ ప్రజలదిగా మమ్ములను ఆశీర్వదించారు గ్రామ సేవలో ఎల్లప్పుడూ రుణపడి ఉంటాను అని గ్రామంలో ప్రజలతో మమేకమై ఉంటాను అని గ్రామ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు

## రసాయనిక భద్రత పై రెండ్రోజుల శిక్షణ ప్రారంభం.




**విశాఖ పట్నం సీకే న్యూస్** విశాఖ గ్రీన్‌పార్ లో కెమికల్ మరియు పెట్రోకెమికల్ ఇండస్ట్రియల్ సేఫ్టీ పై రెండు రోజుల రెసిడెన్షియల్ శిక్షణా కార్యక్రమం గురువారం ప్రారంభమైంది.

ఈ కార్యక్రమంలో ఏపీ వ్యాప్తంగా ఎం ఎ హెచ్ కేటగిరీలో గల 60 రసాయన పరిశ్రమల నుండి 108 మంది భద్రత అధికారులు పాల్గొన్నారు. పారిశ్రామిక భద్రతా చర్యలు మరియు నిబంధనలు అంశం పై వక్తలు ప్రసంగించారు. ప్రమాద అంచనా మరియు ప్రమాద నిర్వహణ, అత్యవసర ప్రణాళిక మరియు ప్రతిస్పందన వ్యూహాలు, భద్రతా పద్ధతుల్లో అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు మొదలైన అంశాలపై మొత్తం 11 సెషన్‌లు నిర్వహిస్తారు. వీటిలో సిఐపీఈటీ నిపుణులు, పరిశ్రమ నిపుణులు మరియు ఐఐటీలు ఐఐపిలు మరియు ఎన్ బిఆర్ ఎన్ (10వ బెటాలియన్ – విజయవాడ) నుండి విషయ నిపుణుల ద్వారా ఈ విషయంపై వివరణాత్మక శిక్షణను అందిస్తున్నట్లు డాక్టర్ సి హెచ్ శేఖర్ తెలియజేశారు.

## బహిరంగంగా మద్యం సేవించే డ్రింకర్స్ పై డ్రోన్ నిఘా.

**చోడవరం సీకే న్యూస్** బహిరంగంగా మద్యం సేవించే మందుబాబుల భరతం పట్టేందుకు డ్రోన్ కెమెరాను ఉపయోగిస్తామని చోడవరం పోలీస్ సీఐ అప్పలరాజు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ మందు బాబులు యువత బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి విచక్షణ రహితంగా అల్లర్లకు తెగబడుతున్నారు. వాటిని అరికట్టాలని ఎస్పీ తుహీన్ సిన్హా ఆదేశాలు మేరకు ఓపెన్ డ్రింకర్స్ ను పట్టుకొనే కార్యక్రమంలో భాగంగా ఎస్సై నాగ కార్తీక్ మరియు సిబ్బందితో డ్రోన్ సహాయం తో పట్టుకునేందుకు టీమ్స్ ను ఏర్పాటు చేసారు. చోడవరం అవుట్ స్కట్స్ ప్రాంతాలకి పంపించి అనుమానం ఉన్న చోట డ్రోన్ సహాయంతో డ్రింకర్స్ ను పట్టుకోవచ్చని సీఐ అప్పలరాజు తెలిపారు

# రాజ్యసభ కోసం పెద్ద పోటీ



**విజయవాడ, డిసెంబర్ 11,** ఏపీలో వచ్చే ఏడాది మే?జూన్ నెలల మధ్య జరగనున్న రాజ్యసభ ఎన్నికలు రాజకీయ వర్గాల్లో ఇప్పటికే చర్చకు దారితీశాయి. ఈసారి నాలుగు స్థానాలు ఖాళీ కానుండగా, ప్రస్తుత పరిస్థితుల రీత్యా ఈ నాలుగింటినీ టీడీపీ కూటమి గెలుచుకునే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్రం నుంచి మొత్తం 11 మంది రాజ్యసభ సభ్యులు ఉన్నారు. అందులో ఇద్దరు టీడీపీ, ఇద్దరు బీజేపీ , మిగిలిన ఏడుగురు వైఎస్సార్‌సీపీకి చెందినవారు.వచ్చే జూన్ 21తో వైసీపీ నాయకులు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ్ నత్వాని పదవీకాలం ముగుస్తుంది. అలాగే గత ఏడాది జరిగిన ఉపఎన్నికలలో టీడీపీ తరఫున గెలిచిన సానా సతీష్ పదవీకాలం కూడా అదే తేదీన పూర్తవుతుంది. ఈ కారణంగా ఎన్నికలు జూన్‌కు ముందే జరిగే అవకాశం ఉందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.కూటమి ప్రభుత్వంలో మూడు పార్టీలు ? టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి ఉండటంతో నాలుగు స్థానాల పంపకం ఎలా జరుగుతుందన్న ప్రశ్న మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇప్పటి వరకు జరిగిన రెండు ఉపఎన్నికల్లో టీడీపీ, బీజేపీ చెరో రెండు సీట్లు పొందగా, జనసేనకు ఇంకా అవకాశం రాలేదు. దీంతో ఈసారి జనసేనకు ఒక సీటు కేటాయించే అవకాశంపై చర్చ ఎక్కువైంది. గతంలో నాగబాబు కు అవకాశం వస్తుందని అనుకున్నా, బీజేపీ ఆ సమయంలో ఒత్తిడి తీసుకోవడంతో జనసేన వెనక్కి తగ్గాల్సి వచ్చింది. కాబట్టి ఈసారి బీజేపీ బదులుగా జనసేనకు అవకాశం ఇస్తారా? అనేది ప్రధాన చర్చాంశంగా మారింది.టీడీపీకి వచ్చిన సీట్లపై కూడా పార్టీ లోపలే పెద్ద పోటీ కనిపిస్తోంది. కేవలం ఏడాదిన్నరలోనే పదవీకాలం ముగిసే సానా సతీష్‌కు మళ్లీ అవకాశం ఇవ్వాలనే అభిప్రాయాలు ఉన్నాయి. ముఖ్యంగా ఆయన లోకేశ్ కు అత్యంత సన్నిహితుడు కావడం, ఢిల్లీలోని కేంద్ర నాయకత్వం వద్ద మంచి పరిచయాలు ఉండటం ఈ అవకాశాలను పెంచుతున్నాయని అంటున్నారు. గతంలో ఈ బాధ్యతలను నిర్వర్తించిన కంభంపాటి రామ్మోహనరావు కూడా ఈసారి రాజ్యసభకు ఆసక్తి చూపుతున్నట్లు సమాచారముంది.ఇక టీడీపీకి చెందిన గల్లా జయదేవ్ , పొత్తుల్లో భాగంగా సీట్లు కోల్పోయిన దేవినేని ఉమా, పిఠాపురం వర్మ , జవహర్తో పాటు సీనియర్ నాయకులు వర్ల రామయ్య , యనమల రామకృష్ణుడు వంటి పలువురు నేతలు కూడా రాజ్యసభ టికెట్ కోసం ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. ముఖ్యంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోసం సీటు వదులుకున్న పిఠాపురం వర్మకు పార్టీ ఏదైనా ప్రత్యామ్నాయం ఇవ్వాలని డిమాండ్ పెరుగుతోంది.అయితే, ఆశావహులలో ఎక్కువ మంది అగ్రవర్ణాలకు చెందినవారే ఉండటంతో, ఈసారి సామాజిక సమతుల్యాన్ని దృష్టిలో ఉంచి బీసీ, ఎస్సీ వర్గాలకూ అవకాశం ఇవ్వాలనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. దీంతో రాబోయే రాజ్యసభ ఎన్నికలు టీడీపీ కూటమిలో భారీ ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి.

# ఇండిగో సంక్షోభం... కుట్ర కోణంలో దర్యాప్తు

**ముంబై, డిసెంబర్ 11, :** ఇండిగో సంస్థకు సం బంధించిన విమానాలు అర్ధంతరంగా ఆగిపోవడం మన దేశంలో తీవ్ర కలవరాన్ని కలిగించాయి.. వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు విమానాశ్రయాలకు పరిమితమయ్యారు. ఉన్నట్టుండి విమానాలు ఆగిపోవడంతో ప్రయాణికులు నరకం చేశారు.. వాస్తవానికి విమానాలు ఆగిపోవడం మన దేశ చరిత్రలో ఇదే తొలిసారి.. ప్రకృతి విపత్తులు చోటు చేసుకున్నప్పుడు.. ఇతర సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు విమానాలను నిలిపివేస్తారు. కానీ ఎటువంటి కారణాలు లేకుండానే ఇండిగో సంస్థ విమానాలు ఆపివేయడం దేశవ్యాప్తంగా ఇబ్బందికరమైన వాతావరణాన్ని కలిగించింది. విమానాలు ఆగిపోవడం వెనక టర్కీ దేశం పాత్ర అనుమానాస్పదంగా కనిపిస్తోందని జాతీయ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ఇండిగో సంస్థకు టర్కీస్ ఎయిర్ లైన్స్ తో విస్తృతమైన కోడ్ షేర్ బాండింగ్ ఉంది. టర్కీస్ ఎయిర్లైన్స్ ను నేరుగా టర్కీ ప్రభుత్వమే నియంత్రిస్తోంది.కొన్ని సంవత్సరాలుగా భారత్, టర్కీ మధ్య అంత గొప్పగా సంబంధాలు లేవు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్తాన్ కు టర్కీ బహిరంగ మద్దతు పలికింది. దీంతో భారతీయ కంపెనీలు టర్కీని బహిష్కరించాయి.. అంతేకాదు టర్కీ అధ్యక్షుడి కుమార్తెకు ప్రయోజనం కలిగించే సెలేబి ఏర్పోర్ట్ సర్వీసెస్ కాంట్రాక్టు ను భారత రద్దు చేసింది. అహ్మదాబాదులో ఎయిర్ ఇండియా

విమానం ప్రమాదానికి గురికావడానికి ముందు మనదేశంలో టర్కీ దేశానికి చెందిన విమానాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.అహ్మదాబాద్ ప్రమాదం తర్వాత ప్రజలు సహజంగానే ఎయిర్ ఇండియా వైపు దృష్టిస్తారించారు. ఈ కుట్ర అనేక రకాలుగా మలుపులు తిరిగింది.. పుతిన్ మనదేశంలో పర్యటిస్తున్నప్పుడే పశ్చిమ దేశాలు సరికొత్త వ్యూహాలు అవలంబించాయి.. అయితే ఈ వ్యవహారం వెనుక టర్కీ మాత్రమే కాకుండా, ఇంకా చాలా దేశాలు ఉన్నాయని తెలుస్తోంది. 2020లో ట్రంప్ భారత్లో పర్యటిస్తున్నప్పుడు సిఏఏ వ్యతిరేక నిరసనలు ఎలా అయితే వ్యక్తమయ్యాయో.. పుతిన్ భారతలో పర్యటిస్తున్నప్పుడు కూడా పశ్చిమ దేశాలు అదే విధంగా అసౌకర్యానికి గురయ్యాయి.ప్రస్తుతం మన దేశంలో పెళ్లిళ్లు, ఇతర వేడుకలు విస్తృతంగా జరుగుతూ ఉంటాయి. ఈ మార్కెట్ మొత్తాన్ని స్తంభింప చేయడానికి ఈ విధమైన కుట్రలకు పాల్పడ్డారని ఆరోపణలు ఉన్నాయి. ఈ సంక్షోభానికి ఇండిగో సంస్థలో ఉన్న అంతర్గత బలహీనతలు కూడా ఒక కారణమని తెలుస్తోంది. పౌర విమానయాన శాఖ పైలెట్ ల విశ్రాంతి సమయాన్ని పెంచింది.. ఈ నిబంధనలను 2024 జనవరిలో విడుదల చేసింది.

అయితే వీటిని ఇండిగో సంస్థ మాత్రం పాటించలేదు.. సొంత పైలెట్ అకాడమీ ఉన్నప్పటికీ సకాలంలో పైలెట్లను ఇండిగో సంస్థ నియమించుకోలేదు. ఇండిగో సంస్థలో గంగువాల్ కుటుంబం తమ వాటాలను నిరంతరం విక్రయించుకునే పనిలో పడింది. అందులో వాటాలను పశ్చిమ దేశాలకు చెందిన బ్యాంకులు కొనుగోలు చేశాయి. అందువల్లే ఇటీవల విమానాలను తెలివిగా నిలిపివేశాయి.ప్రభుత్వం పైలెట్ల విశ్రాంతి సమయాన్ని.. రాత్రి కాలంలో ఆపరేషన్ల నియమాలను అత్యంత కఠిన తరం చేసింది. దీంతో రోజుకు 2300 విమానాలను నడిపే ఇండిగో సంస్థ మీద విపరీతమైన ఒత్తిడి పడింది. పైలెట్లు విమానాలు నడపడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ.. కంపెనీ కావాలనే విమానాలను నిలిపివేసిందని తెలుస్తోంది. పలువురు పైలెట్లు విజిల్ బ్లోయర్లుగా ముందుకు వచ్చి ఈ నిజాలను వెల్లడించారు.

# బోర్డర్ లో భారీ ప్రాజెక్టులు

**శ్రీనగర్, డిసెంబర్ 11, :**
భారత్–పాక్ సరిహద్దు అంటేనే ఉద్రిక్తతలకు నెలవు. పరిస్థితి ఎప్పుడు ఎలా ఉంటుందో ఎవరికీ తెలియదు. ఇలాంటి పరిస్థితిలో భారత్.. సరిహద్దు భద్రతను మరింత పరిష్టం చేసింది. భారత్?పాకిస్థాన్ సరిహద్దుకు అత్యంత సమీపంలో 125 ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పనులు పూర్తయి, వాటిని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జాతికి అంకితం చేశారు. ఈ ప్రాజెక్టుల్లో కీలకమైన రోడ్లు, మాడ్యులర్ వంతెనలు, సొరంగాలు ఉన్నాయి, వీటి విలువ సుమారు రూ.5 వేల కోట్లు. వీటితో సైన్యం సరిహద్దుకు వేగంగా చేరుకునే అవకాశాలు మెరుగవుతాయి.స్థాపితమైన బార్డర్ రోడ్ ఆర్గనైజేషన్ గతంలో పెద్దగా పనులు చేయలేదు. తాజాగా 23 రోడ్లు, 93 వంతెనలు, 4 ఇతర ప్రాజెక్టులు సరిహద్దు రక్షణను బలపరిచే విధంగా రూపొంది ఉన్నాయి. రాజస్థాన్ నుంచి జమ్మూ కాశ్మీర్, లడ్డాక్, ఉత్తరాఖండ్, అరుణాచల్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ సరిహద్దులపై ఈ పనులు చేపట్టింది. హిమాలయ ప్రాంతాలలో కూడా ఇంజినీరింగ్ అద్భుతాలు చోటు చేసుకున్నాయి.లడ్డాక్

ప్రాంతంలో దౌలత్‌బేగ్ నుంచి 50 కిలోమీటర్ల రోడ్డు నిర్మించడం ఎంతో కీలకం. ఈ ప్రాజెక్టు సియాచిన్ పరిస్థితులను కాపాడేందుకు సంబంధించినది. 920 మీటర్ల పొడవైన సొరంగం కూడా నిర్మించబడింది, ఇది సైన్యానికి ఏకకాలంలో వేగంగా ప్రాథమిక స్థితికి చేరుకోవడంలో సహాయపడుతుంది. ఉత్తరాఖండ్ ఖుమాయు, నార్త్ సిక్కిం, మిజోరం వంటి క్లిష్ట ప్రాంతాల్లో రోడ్లు, వంతెనలు, ఇతర మౌలిక వసతులు ఏర్పాటు చేయడం ద్వారా కేవలం సైనికుల కోసం మాత్రమే కాకుండా, ప్రజలకు కూడా నిత్యావసర సదుపాయాలు అందించడం లక్ష్యంగా ఉంది. ప్రజలు సరిహద్దుకు సమీపంలోని ప్రాంతాల్లో నివసించడానికి వీలుగా మారిందిపాత కాలంలో అటువంటి రోడ్లు, వంతెనలు లేకపోవడం వల్ల భారత సైన్యం సరిహద్దుకు చేరుకోవడంలో జాప్యం అయ్యేది. గత యుద్ధాలలో నష్టాలకు కారణమైంది. ఈ కొత్త నిర్మాణాలు సైన్యం వేగంగా కదలడానికి దోహదపడతాయి. తద్వారా భద్రతా పరిస్థితులను బలోపేతం చేస్తాయి. సంస్థాగత, వ్యూహాత్మకమైన అభివృద్ధులు భారత్ సరిహద్దు భద్రతలో కీలక పాత్ర పోషించనున్నాయి. భవిష్యత్తులో ఇదే విధంగా ఇతర సరిహద్దు ప్రాంతాల్లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి కొనసాగుతుంది.

# ముంబై స్థాయిలో హైదరాబాద్ నాలుగు కార్పొరేషన్లు

**హైదరాబాద్, డిసెంబర్ 11, :**
హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిని ఔటర్ రింగ్ రోడ్డు వరకు విస్తరిస్తూ, పరిధిలోని 27 పెరిఫెరల్ అర్బన్ లోకల్ బాడీలను విలీనం చేషశారు. తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. గ్రేటర్ వార్డుల సంఖ్యను 150 నుండి 300 కు పెంచుతూ అధికారిక ఉత్తర్వులు (ఉూ) జారీ చేసింది. పట్టణ పాలనను మరింత బలోపేతం చేయడంలో భాగంగా, ఈ విస్తరణకు అనుగుణంగా వార్డుల సంఖ్యను రెట్టింపు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటివరకు ఉన్న 150 వార్డుల స్థానంలో ఇకపై 300 వార్డులు×× ఉంటాయి. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని 27 పట్టణ స్థానిక సంస్థలను విలీనం చేయడంతో ఈ మార్పు అనివార్యమైంది. విస్తరించిన హైదరాబాద్ పరిధిని తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్ గా పరిగణిస్తున్నారు. వార్డుల సంఖ్య పెంపు ద్వారా ప్రతి వార్డు పరిధి తగ్గి, కార్పొరేటర్లు ప్రజలకు మరింత చేరువగా ఉండటానికి, సమస్యలను త్వరగా పరిష్కరించడానికి వీలు కలుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఇది మెరుగైన పౌర సేవలు , మౌలిక వసతుల కల్పనకు దోహదపడుతుంది. ఈ నిర్ణయం తీసుకోవడానికి ముందు, సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ద్వారా వార్డుల పునర్వ్యవస్థీకరణపై సమగ్ర అధ్యయనం చేయించారు. ఆ నివేదిక ఆధారంగానే ఈ పెంపునకు ఆమోదం లభించింది.అయితే ఇంత పెద్ద ప్రాంతానికి ఒకే మేయర్ ఉండటం కష్టమనితర్వాత డీసెంట్రలైజ్ చేసి మూడు లేదా నాలుగు కార్పొరేషన్లుగా విభజించే ప్రణాళికలు ఉన్నట్లుగా తెలుస్తోంది. తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం 300 వార్డులు, 300 ఎన్నికైన కార్పొరేటర్లు ఉంటారు. ఇది గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టానికి అనుగుణంగా జరిగింది. ప్రస్తుతం గ్రేటర్ పరిధి 650 చ.కి.మీ.లు మాత్రమే ఉండగా, 27 మున్సిపాలిటీలు, 1 గ్రామ పంచాయతీలను కలిపిన తర్వాత ఇది 2,000 చ.కి.మీ.లకు చేరుకుంటుంది. జనాభా 1.3 కోట్లకు పైగా ఉండగా, ప్రతి వార్డులో 40,000–50,000 మందులు ఉంటారు. సర్కిల్స్ సంఖ్య 30 నుంచి 57కి పెరిగింది. ప్రతి మెర్జ్ అయిన మున్సిపాలిటీని ఒక సర్కిల్‌గా పరిగణిస్తారు. గ్రేటర్ విస్తరణ తర్వాత, దీనిని మూడు లేదా నాలుగు చిన్న కార్పొరేషన్లుగా విభజించే ప్రణాళికలు ఉన్నాయి. ఫలితంగా, ప్రస్తుత ఒక మేయర్ పదవి కాకుండా నాలుగు మేయర్ స్థానాలతో కార్పొరేషన్లు ఏర్పడే అవకాశం ఉంది. మూడు వందల మంది కార్పొరేటర్లతో అంటే పాలన కూడా గందరగోళంగా మారే అవకాశం ఉంటుంది. అందుకే నాలుగు కార్పొరేషన్లు చేసి..నలుగురు మేయర్లు బాధ్యతలు నిరవహించే అవకాశాలు ఉన్నాయి. వార్డుల సంఖ్య ఖరారు కావడంతో వార్డుల డీలిమిటేషన్ ప్రక్రియను ఉఊఓఅ త్వరలో చేపట్టనుంది. ఈ ప్రక్రియలో హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల పరిపాలనా విభాగాలతో సమన్వయం చేసుకోనుంది. ప్రస్తుత ఉఊఓఅ కౌన్సిల్ టర్మ్ ఫిబ్రవరి 11, 2026కు ముగుస్తుంది. ఆ తర్వాత ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశంఉంది. ఇప్పటికి అయితే 300 వార్డులతో ఎన్నికలు జరిగితే, కాంగ్రెస్, ఃఖీా, ఃఏఖ, ంఎఓఎఓ మధ్య తీవ్ర పోటీ జరుగుతుంది. 2020 ఎన్నికల్లో ఃఖీా 56 సీట్లు, ఃఏఖ 48, ంఎఓఎఓ 44, కాంగ్రెస్ 2 సీట్లు సాధించాయి. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఫేవరేట్ గా బరిలోకి దిగనుంది.

# పడకేసిన రియల్ ఎస్టేట్..

**అమరావతి, డిసెంబర్ 11,** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న నిర్ణయాలతో అమరావతి ప్రాంత రైతులకు సంబంధించిన భూముల విలువ ఢమాల్ అని పడిపోయింది. 2014 ఎన్నికల్లో గెలిచిన తర్వాత అమరావతి రాజధానిగా ప్రకటించిన సమయంలో రాజధాని ప్రాంతంలో ఎకరం భూమి నలభై లక్ష రూపాయలు చేసే భూమి ఒక్కసారిగా ఎనభై లక్షల రూపాయల వరకూ పలికింది. రాజధాని ఇక్కడకు వస్తుందని తెలిసి అనేక మంది కొనుగోలు చేయడానికి ముందుకు రావడంతో రాజధాని ప్రాంతమే కాకుండా గుంటూరు జిల్లాలోని భూములకు కూడా ఒక్కసారి ధరలు పెరిగాయి. అక్కడకు కార్లలో అధిక సంఖ్యలో రియల్ వ్యాపారులు వచ్చి భూములుబేరాలు ఆడి కొనేవారు. కానీ నేడు బేరమాడే వారు కూడా లేరు.అయితే 2019 ఎన్నికలలో జగన్ వచ్చి మూడు రాజధానుల ప్రతిపాదన తెచ్చిన వెంటనే తిరిగి ఎకరం భూమి నలభై లక్షల రూపాయలకు చేరింది.దీంతో ఈ ప్రాంత వాసులు ముఖ్యమంత్రిగా చంద్రబాబు తిరిగి ఎన్నికయ్యేందుకు దోహదపడ్డారు. వారి ఆందోళనలు ఒకరకంగా పార్టీకి అనుకూలంగా మారాయి. అయితే చంద్రబాబు వచ్చిన తర్వాత అనుసరిస్తున్న పద్ధతులు, వరసగా భూ సమీకరణలు చేస్తుండటంతో మళ్లీ రియల్ ఎస్టేట్ స్తబ్దత నెలకొనిందంటున్నారు. గతంలో హైదరాబాద్ నుంచి వచ్చిన కొందరు రియల్ వ్యాపారులు ఇక్కడకు వచ్చి భూములు కొనుగోలు చేసి వెంచర్లను ఏర్పాటు చేశారు. కొందరు అపార్ట్ మెంట్లు నిర్మించారు. నేడు అపార్ట్ మెంట్ల ధరలు కూడా గతంలో మాదిరిగా లేవంటున్నారు. గతంలో అమరావతి రాజధాని హైప్ చూసి భూమిని కొనుగోలు చేసిన వారు ఇప్పుడు అమ్మాలన్నా కొనేవారు లేరని వాపోతున్నారు.అమరావతిలో తొలి విడత ల్యాండ్ పూలింగ్ కు ఇచ్చిన భూములు ఇంత వరకూ అభివృద్ధి చేయకుండా రెండో విడత భూ సమీకరణకు ప్రభుత్వం వెళ్లడం, మూడో విడత కూడా ఉందనిచెప్పడంతో భూముల ధరలు ఢమాల్ అంటున్నాయట. ఇందుకు అమరావతికి చెందిన ఒక రైతు ఉదాహరణ చెప్పారు. ఎక్కడైనా ఒక వీధిలో ఒక షాపు ఉంటే దానికి గిరాకీ ఉంటుంది. అదే వీధిలో మరొక షాపు ఏర్పాటయితే గిరాకీ తగ్గిపోతుంది. ఇప్పుడు రెండోసారి భూ సమీకరణ విషయంలో తాము కూడా ఇలాగే అన్యాయానికి గురవుతున్నామని చెబుతున్నారు. తాము రాజధానికి వ్యతిరేకం కాదంటూనే తమకు ప్లాట్లను అభివృద్ఇ చేయకుండానే మరొకరికి ప్లాట్లు కేటాయించడంతో భూముల ధరలు తగ్గిపోయాయని, జేఏసీ నేతలతో మాట్లాడి ఫలితం లేదని, గ్రామ సభలు జరిపి రైతుల నుంచి అభిప్రాయాలను సేకరించాలి కదా? అని రైతులు ప్రశ్నిస్తున్నారు.

# అమ్మో.. ఇది టీజరా...

**హైదరాబాద్, డిసెంబర్ 11, :** నందమూరి బాలకృష్ణ, బోయపాటి శ్రీను కాంబినేషన్ లో సినిమా వస్తుంది అంటే, కచ్చితంగా ఓవర్ మాస్ ఎలివేషన్స్ ఉంటాయని మైండ్ లో బ్లైండ్ గా ఫిక్స్ అయిపోతారు ఆడియన్స్. ఇక 'అఖండ' లాంటి సినిమాకు సీక్వెల్అంటే, ఏ రేంజ్ మాస్ సన్నివేశాలు ఉంటాయో ఊహించుకోవచ్చు. ఆ ఊహకు తగ్గట్టుగానే విడుదల చేసిన రెండు ట్రైలర్స్ ఉన్నాయి. హద్దులు దాటినా మాస్ సన్నివేశాలు, అసలు ఇంత అవసరమా అని అనిపించేలా ఉన్నాయి. ఇకపోతే ఈ చిత్రం డిసెంబర్ 12 న ప్రపంచవ్యాప్తంగా భారీ లెవెల్ లో విడుదల అవ్వబోతున్న సందర్భంగా, మేకర్స్ కాసేపటి క్రితమే ఒక టీజర్ వీడియో ని విడుదల చేశారు. ఈ టీజర్ కి మామూలు ఫ్యాన్స్ నుండి మాత్రమే కాదు, నందమూరి ఫ్యాన్స్ నుండి కూడా డివైడ్ రెస్పాన్స్ వచ్చింది. ఒక్కసారిగా ఆ టీజర్ చూడగానే, ఇదేందయ్యా ఇది, నేనెప్పుడూ చూడాలా అనే మూమెంట్ ప్రతీ ఒక్కరికి వస్తుంది.మనిషిని తలా క్రిందలుగా చేసి, చరచేతిలో పెట్టుకొని, తన మేనకోడలికి దిష్టి లాగా, నేలకేసి కొట్టడాన్ని చూసి ఆడియన్స్ కి నవ్వాలో, కోపం తెచుకోవాలో తెలియని పరిస్థితి. ఎదో ఒక్క షాట్ ఇలాంటిది ఉంటే పర్వాలేదు, ప్రతీ షాట్ లో ఇలాంటి సన్నివేశాలు ఉంటే ఓవర్ డోస్ లాగా అనిపిస్తుంది. ఈ టీజర్ చూసిన తర్వాత అదే అనిపించింది. దీన్ని ఎంజాయ్ చేసే ఆడియన్స్ కూడా ఉంటారు, కానీ కామెడీ దారిలో అలోచించి ఎంజాయ్ చేసేవాళ్ళే ఉంటారు. బాలయ్య, బోయపాటి శ్రీను కాంబినేషన్ లో ఇలాంటి సన్నివేశాలు ఉంటాయని ఊహిస్తాం, కానీ ప్రతీ షాట్ లోనూ ఇలాంటివే ఉంటాయంటే తీసుకోవడం కష్టమే కదా. మరి ఆడియన్స్ ఈ చిత్రాన్ని ఎలా తీసుకుంటారో చూడాలి. అఖండ చిత్రం లో కూడా ఇలాంటి సన్నివేశాలు ఉన్నాయి. కానీ ఓవర్ డొసేజ్ లేదు, బాలయ్య స్క్రీన్ ప్రెజెన్స్ ని వేరే లెవెల్ లో వాడుకున్నాడు బోయపాటి.కానీ ఇక్కడ మా కాంబినేషన్ లో వస్తున్న నాల్గవ సినిమా కాబట్టి, ఈ రేంజ్ మాస్ సన్నివేశాలు ఉండాల్సిందే అని గిరి గీసుకొని తీసినట్టుగా అనిపించింది ఈ సినిమా టీజర్స్ ని, ట్రైలర్స్ ని చూస్తుంటే. ఇకపోతే ఈ చిత్రానికి సంబంధించిన ప్రీమియర్ షోస్ రేపటి రాత్రి నుండి మొదలు అయ్యే అవకాశాలు ఉన్నాయ్. ప్రస్తుతానికి మొదటి రోజుకి సంబంధించిన అడ్వాన్స్ బుకింగ్స్ ని మొదలు పెట్టారు. రేపు ప్రీమియర్ షోస్ కి సంబంధించిన అడ్వాన్స్ బుకింగ్స్ ని మొదలు పెట్టే అవకాశాలు ఉన్నాయి. బుక్ మై షో యాప్ ఈ చిత్రానికి గంటకు 16 వేలకు పైగా టికెట్స్ అమ్ముడుపోతున్నాయి. చూస్తుంటే బంపర్ ఓపెనింగ్ వచ్చేలాగానే ఉంది.

# ఏకగ్రీవాలకు అవకాశమివ్వద్దు ఎన్నికలు జరపాలి

**హైదరాబాద్: :** రాష్ట్రంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకగ్రీవాలకు తావివ్వకుండా ప్రతి ఒక్క వార్డు సర్పంచు అభ్యర్థులకు ఎన్నికలు జరపాలని రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని తెలంగాణ సర్పంచ్ల సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వీ యాదయ్య గౌడ్ కోరారు. పలు గ్రామాలలో వేలంపాట పేరుతో ధనబలంతో సర్పంచ్ పదవులను డబ్బులు ఇచ్చి కొనుకుంటు...రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హైదర్ గూడ ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నోటాకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని ఎన్నికల కమిషన్ కు విజ్ఞప్తి చేసారు. తక్షణమే ఏకగ్రీవమైన సర్పంచ్లను రద్దుచేసి ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మణుగూరులో ఉద్రిక్తత

**భద్రాద్రి కొత్తగూడెం: :** మణుగూరు జిల్లా పరిషత్ కోఎడ్యుకేషన్ పాఠశాల దగ్గర ద్ద ఉద్రిక్తత నెలకొంది. పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ బిఅర్ఎస్ నాయకుల మధ్య ఘర్షణ చెలరేగింది. రహదారులకు అడ్డంగా టెంట్లు వేసి ప్రచారం చేస్తున్నారంటూ ఒకరిపై ఒకరు పిర్యాదు చేసుకున్నారు. దాంతో అధికారులు ఇరువర్గాలకు సంబంధించిన టెంట్లు తొలగించారు


# రూ 315 కోట్లకు తాజా బంజారా సోల్డ్

**హైదరాబాద్, డిసెంబర్ 11, :** హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో కీలక ఒప్పందం జరిగింది. ప్రఖ్యాత తాజ్ బంజారా హోటల్‌ను అరబిందో గ్రూప్‌కు చెందిన ఆరో రియాల్టీ రూ. 315 కోట్లకు కొనుగోలు చేసింది. 16,645 చదరపు యార్డ్సులో విస్తరించి ఉన్న ఈ లగ్జరీ ప్రాపర్టీలో.. 1.22 లక్షల చదరపు అడుగుల బిల్ట్–అప్ ఏరియా ఉంది. ఈ లగ్జరీ హోటల్‌లో 270 గదులతో ఉన్నాయి. కాగా, ఈ ఏడాది ప్రారంభం నుంచి బంజారా హిల్స్‌లో రియల్ ఎస్టేట్ ధరలు గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో ఈ ఒప్పందం ప్రాధాన్యత సంతరించుకుంది.హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో కీలక ఒప్పందం జరిగింది. నగరంలో ప్రఖ్యాత లగ్జరీ హోటళ్లలో ఒకటైన 'తాజ్ బంజారా'ను అమ్మేశారు. అరోబిందో గ్రూప్‌కు చెందిన రియల్ ఎస్టేట్ సంస్థ.. ఆరో రియాల్టీ ఈ హోటల్ ప్రాపర్టీని రూ. 315 కోట్లకు కొనుగోలు చేసింది. ఈ ఏడాది అక్టోబర్ 31న దీనికి సంబంధించిన లావాదేవీలు పూర్తైనట్లు సమాచారం. నగరంలో జరిగిన ముఖ్యమైన ఒప్పందాల్లో ఒకటిగా ఈ తాజ్ బంజారా డీల్ నిలిచిందని రియల్ ఎస్టేట్ నిపుణులు పేర్కొంటున్నారు. తాజ్ బంజారా కొనుగోలుకు స్టాంప్ డ్యూటీ కింద రూ. 17.3 కోట్లు చెల్లించినట్లు తెలుస్తోంది.కాగా, హోటల్ బంజారా లిమిటెడ్ సంస్థకు చెందిన ఈ తాజ్ బంజారా.. 16,645 చదరపు యార్డ్స్ విస్తీర్ణం కలిగిన ల్యాండ్ పార్సల్‌లో ఉంది. ఇందులో బిల్ట్–అప్ ఏరియా 1.22 లక్ష చదరపు అడుగులు. ఈ హోటల్‌లో మొత్తం 270పైగా గదులు ఉన్నాయి. అయితే, గత రెండు సంవత్సరాలుగా పన్నులు చెల్లించకపోవడంతో.. ఈ ఏడాది ప్రారంభంలో జీహెచ్ఎంసీ అధికారులు తాజ్ బంజారాను లాక్ చేసినట్లు తెలుస్తోంది.

# ప్రోటీన్ల లోపం ఉంటే మన శరీరంలో కనిపించే లక్షణాలు, సంకేతాలు ఇవే..

## ఏయే ఆహారాలను తినాలంటే..?

మన శరీరానికి రోజూ అవసరం అయ్యే పోషకాల్లో ప్రోటీన్లు కూడా ఒకటి. ప్రోటీన్లు మనకు పెద్ద ఎత్తున అవసరం అవుతాయి. ప్రతి ఒక్కరు రోజూ కచ్చితంగా తమ శరీర బరువుకు అనుగుణంగా ప్రోటీన్లను తీసుకోవాల్సి ఉంటుంది. ప్రతి ఒక కిలో శరీర బరువుకు గాను 0.75 గ్రాముల ప్రోటీన్లను మనం తీసుకోవాలి. అప్పుడే శరీరానికి శక్తి లభిస్తుంది. కండరాలు మరమ్మత్తులకు గురై ఆరోగ్యంగా ఉంటాము. దేహం దృఢంగా మారుతుంది. రోజంతా శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. ఎలాంటి రోగాలు రాకుండా ఉంటాయి. అయితే ప్రపంచ ఆరోగ్య సంస్థ చెబుతున్న గణాంకాల ప్రకారం ప్రస్తుతం చాలా మంది ప్రోటీన్లు ఉండే ఆహారాలను సరిగ్గా తీసుకోవడం లేదని తేలింది. అందరూ జంక్ ఫుడ్‌కు అలవాటు పడ్డారు. దీని కారణంగా చాలా మందికి ప్రోటీన్ల లోపం కూడా వస్తుందని హెచ్చరిస్తున్నారు.




### విపరీతమైన అలసట, నీరసం..

ప్రోటీన్ల లోపం ఉంటే మన శరీరం మనకు పలు లక్షణాలను, సంకేతాలను తెలియజేస్తుంది. ప్రోటీన్ల లోపం ఉన్నవారు ఎల్లప్పుడూ నీరసంగా ఉంటారు. బలహీనంగా అనిపిస్తారు. అలసట ఎక్కువగా ఉంటుంది. చిన్న పనిచేసినా విపరీతమైన అలసట వస్తుంది. అలాగే కండరాల నొప్పులు కూడా ఉంటాయి. బద్ధకంగా ఉంటారు. ఏ పని చేయాలనిపించదు. ఇక బరువు తగ్గడం కోసం ఎన్ని వ్యాయామాలు చేసినా డైట్‌ను పాటించినా బరువు తగ్గలేకపోతుంటారు. ప్రోటీన్ల లోపం వల్ల కూడా ఇలా జరుగుతుంది. ఈ లోపం ఉంటే మెదడుపై కూడా ప్రభావం పడుతుంది. దీని వల్ల మూడ్ మారుతుంది. ఎల్లప్పుడూ ఏదో కోల్పోయినట్లు ఉంటారు. ఒత్తిడి, ఆందోళన అధికంగా ఉంటాయి.

### ఎముకలు, చర్మం, జుట్టు సమస్యలు..

ప్రోటీన్ల లోపం ఉన్నవారికి లో షుగర్ సమస్య ఏర్పడుతుంది. శరీరంలో షుగర్ లెవల్స్ ఎల్లప్పుడూ పడిపోతుంటాయి. దీంతో నీరసం వచ్చి స్పృహ తప్పినట్లు అనిపిస్తుంది. ప్రోటీన్ల లోపం ఉంటే ఎముకలకు క్యాల్షియం, విటమిన్ డి సైతం సరిగ్గా లభించవు. దీంతో అవి నొప్పులుగా ఉంటాయి. ఎల్లప్పుడూ ఎముకల నొప్పి ఉంటుంది. ఎముకలు బలహీనంగా కూడా మారుతాయి. చిన్న దెబ్బ తగిలినా ఎముకలు విరిగిపోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ప్రోటీన్ల లోపం ఉంటే చర్మం ఎల్లప్పుడూ కందిపోయి ఎర్రగా కనిపిస్తుంది. కొందరికి చర్మంపై పొట్టు రాలుతుంది. పొలుసులుగా ఏర్పడి చర్మం ఊడిపోతుంది. అలాగే జుట్టు బాగా రాలిపోతుంది. వెంట్రుకలు పలుచబడతాయి. అలాగే గోర్లు బలహీనంగా మారుతాయి. అందవిహీనంగా కనిపిస్తాయి. గోర్లు చిట్లిపోతాయి. ఇలా ప్రోటీన్ల లోపాన్ని మనం సులభంగా గుర్తించవచ్చు.

### ఈ ఆహారాలను తినాలి..

ఇక ఈ లక్షణాలు ఉన్నవారు రోజూ ప్రోటీన్లు ఉండే ఆహారాలను తింటుంటే ఈ లోపం నుంచి బయట పడవచ్చు. దీంతో ఆయా అనారోగ్య సమస్యలు కూడా తగ్గిపోతాయి. ఆరోగ్యంగా ఉంటారు. ఇక ప్రోటీన్లు మనకు ఎక్కువగా పప్పు దినుసులు, బీన్స్, శనగలు, బాదంపప్పు, జీడిపప్పు, వాల్ నట్స్, పిస్తా, గుమ్మడి విత్తనాలు, పొద్దు తిరుగుడు విత్తనాలు, చియా సీడ్స్, అవిసె గింజలు, పచ్చి బఠానీలు, కాలిఫ్లవర్, క్యాబేజీ, చికెన్, మటన్, మటన్ లివర్, చేపలు, గుడ్లు, పాల వంటి ఆహారాల్లో లభిస్తాయి. కనుక వీటిని రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే కావల్సినన్ని ప్రోటీన్లు లభిస్తాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాలు రాకుండా చూస్తాయి.

# దేశంలో పెరుగుతున్న నాడీ సంబంధిత వ్యాధులు.. ప్రతి మూడు కుటుంబాల్లో ఒకరికి..!

గుండెజబ్బులు, మధుమేహం, క్యాన్సర్ తర్వాత భారత్‌లో నాడీ సంబంధిత వ్యాధుల ప్రమాదం పెరిగింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ గ్లోబల్ స్టేటస్ రిపోర్ట్ ఆన్ న్యూరాలజీ 2025 నివేదిక ప్రకారం.. గత మూడు దశాబ్దాల్లో భారత్‌లో నాడీ సంబంధిత వ్యాధులు దాదాపు రెట్టింపయ్యాయి. ప్రతి సంవత్సరం దాదాపు 2.5 మిలియన్ల మంది భారతీయులు స్ట్రోక్స్‌తో బాధపడుతున్నారు. అయితే చిత్తవైకల్యం, మైగ్రేన్స్, మూర్ఛ వంటి వ్యాధులు సైతం వేగంగా పెరుగుతున్నాయి. భారత్‌లోని మూడు కుటుంబాల్లో ఒకటి ఏదో రకమైన మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. తక్షణ విధాన పరమైన చర్యలు చేపట్టకపోతే రాబోయే దశాబ్దంలో ఈ సమస్య మరణాలకు, వైకల్యానికి ప్రధాన కారణం కావొచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.




తాజా డేటా ప్రకారం.. ప్రతి నాలుగు నిమిషాలకు ఒక భారతీయుడు స్ట్రోక్‌తో మరణిస్తున్నాడు. 80 లక్షల మంది సీనియర్ సిటిజన్స్ అల్జీమర్స్, చిత్తవైకల్యంతో బాధపడుతున్నారని అంచనా. ఈ సంఖ్య 2050 నాటికి 3కోట్లకు చేరుతుందని అంచనా. దాదాపు 15 కోట్ల మంది భారతీయులు ఎక్కువగా మహిళలు సాధారణ లేదంటే దీర్ఘకాలిక తలనొప్పి, మైగ్రేన్‌తో బాధపడుతున్నారు. దేశంలో దాదాపు 1.2 కోట్ల మంది మూర్ఛ వ్యాధితో బాధపడుతున్నారు. కానీ, ఇందులో సగానికిపైగా చికిత్స తీసుకోవడం లేదు. పట్టణ వృద్ధ జనాభాలో పార్కిన్సన్స్, డయాబెటిక్ న్యూరోపతి కేసులు సైతం వేగంగా పెరుగుతున్నాయి. దేశంలో లక్ష మంది జనానికి 0.3 మంది మాత్రమే న్యూరాలజిస్టులు ఉన్నారు. 70శాతం జనాభా నివసించే గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది. పెద్ద జిల్లాల్లో ఒక్క న్యూరాలిజిస్ట్ కూడా అందుబాటులో లేరు. నేషనల్ మెడికల్ జర్నల్ ఆఫ్ ఇండియా ప్రకారం.. దేశంలో మొత్తం న్యూరాలజిస్ట్‌ల సంఖ్య సుమారు 35వేలు. కనీసం 50వేల మంది నిపుణులు అవసరమని భావిస్తున్నారు.

మిలియన్ల మంది రోగులు మధుమేహం, ఒత్తిడి, సాధారణ తలనొప్పి ప్రారంభ లక్షణాలు తప్పుగా భావిస్తారు. చికిత్స తీసుకోవడంలో ఆలస్యం చేస్తున్నారు. శాశ్వత వైకల్యం, మరణం ప్రమాదం పెరుగుతుంది. నివేదిక ప్రకారం.. దేశవ్యాప్తంగా ప్రధాన ఆసుపత్రుల్లో 20శాతం మాత్రమే స్ట్రోక్స్ యూనిట్స్ ఉన్నాయి. పునరావాస కేంద్రాలు, పిల్లల న్యూరాలజీ సేవలు, పాలియేటివ్ కేర్ ఎక్కువగా మెట్రోపాలిటన్ ప్రాంతాలకే పరిమితం. గ్రామీణ ఆరోగ్య గణాంకాలు 2024 ప్రకారం.. 600 కంటే ఎక్కువ జిల్లాల్లో మెదడు వ్యాధులకు ప్రత్యేక చికిత్సా సౌకర్యాలు అందుబాటులో లేవు. భారత్‌లో నాడీ సంబంధిత వ్యాధులు కేవలం ఆరోగ్య సమస్యగానే కాకుండా.. సామాజిక, ఆర్థిక విపత్తుగా మారుతున్నాయని నివేదిక హెచ్చరిస్తోంది. మెదడు ఆరోగ్యాన్ని ఇప్పుడు జాతీయ ఆరోగ్య విధానంలో కేంద్రంగా ఉంచకపోతే.. అది 2035 నాటికి మరణానికి, వైకల్యానికి ప్రధాన కారణం కావొచ్చు. మెదడు ఆరోగ్యాన్ని నిపుణుల ఆధారిత ఆందోళనగా కాకుండా.. ప్రజారోగ్య హక్కుగా గుర్తించాల్సిన సమయం ఆసన్నమైంది.

# పీకన్ నట్స్ గురించి మీరు ఎప్పుడైనా విన్నారా..?

## వీటిని రోజూ తింటే ఎన్నో అద్భుతమైన లాభాలను పొందవచ్చు..!



బాదంపప్పు, జీడిపప్పు, వాల్ నట్స్ వంటి అనేక రకాల నట్స్ గురించి చాలా మందికి తెలుసు. కానీ మనకు తెలియని ఇంకా ఎన్నో రకాల నట్స్ మనకు అందుబాటులో ఉన్నాయి. అవన్నీ మనకు ఆరోగ్యకరమైన ప్రయోజనాలను అందిస్తాయి. ఇక అలాంటి నట్స్‌లో పీకన్ నట్స్ కూడా ఒకటి. అయితే వీటి గురించి చాలా మందికి తెలియదు. వీటి గురించి చాలా మంది ఎప్పుడూ విని కూడా ఉండరు. కానీ ఇవి కూడా మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. పీకన్ నట్స్ ఎంతో రుచిగా ఉండడమే కాదు, అనేక పోషకాలను సైతం కలిగి ఉంటాయి. వీటిల్లో ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. అందువల్ల ఈ నట్స్‌ను రోజూ తింటే అనేక లాభాలను పొందవచ్చు. పలు వ్యాధులను నయం చేసుకునేందుకు, పోషకాహార లోపాన్ని తగ్గించుకునేందుకు ఈ నట్స్ ఎంతగానో దోహదం చేస్తాయి. కనుక వీటిని రోజూ తినాలని పోషకాహార నిపుణులు, వైద్యులు సూచిస్తున్నారు.

### గుండె జబ్బులు రాకుండా..

పీకన్ నట్స్‌లో మోనో అన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. కనుక ఈ నట్స్‌ను తింటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీని వల్ల గుండె జబ్బులు రాకుండా అడ్డుకోవచ్చు. ముఖ్యంగా హార్ట్ స్ట్రోక్స్ రాకుండా ఉంటాయి. ఈ నట్స్‌లో మెగ్నిషియం, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉండడం వల్ల వీటిని తింటుంటే శరీరంలోని వాపులు తగ్గుతాయి. ముఖ్యంగా రక్త నాళాల వాపులను తగ్గించుకోవచ్చు. దీని వల్ల రక్త నాళాలు వెడల్పుగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఈ నట్స్ ఎంతో దోహదం చేస్తాయి. ఈ నట్స్‌ను రోజూ తింటుంటే బీపీని కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు.


### బరువు తగ్గేందుకు..

పీకన్ నట్స్‌లో విటమిన్ ఇ తోపాటు పాలిఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. కనుక వీటిని తింటే ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. ఈ నట్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల వీటిని తింటే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ముఖ్యంగా మలబద్ధకం తగ్గుతుంది. అలాగే ఈ నట్స్‌లో ఉండే ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వుల కారణంగా వీటిని తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇలా బరువు తగ్గడం చాలా తేలికవుతుంది. కనుక అధికంగా బరువు ఉన్నవారు రోజూ ఈ నట్స్‌ను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. వీటిని తినడం వల్ల మాంగనీస్ అధికంగా లభిస్తుంది. ఇది శరీర మెటబాలిజం పెరిగేలా చేస్తుంది. దీని వల్ల క్యాలరీలు ఖర్చయి కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు.

### రక్తహీనతకు..

పీకన్ నట్స్‌లో కాపర్ అధికంగా ఉంటుంది. ఇది ఎర్ర రక్త కణాల నిర్మాణానికి సహాయం చేస్తుంది. ఐరన్‌ను శరీరం శోషించుకునేలా చేస్తుంది. దీని వల్ల రక్తం వృద్ధి చెందుతుంది. రక్త హీనత తగ్గుతుంది. అలాగే నాడీ మండల వ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది. పీకన్ నట్స్‌లో విటమిన్ బి1 అధికంగా ఉంటుంది. ఇది నాడీ మండల వ్యవస్థ సక్రమంగా పనిచేసేందుకు దోహదం చేస్తుంది. శరీర మెటబాలిజం పెరిగేలా చేస్తుంది. దీని వల్ల శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. ఉత్సాహంగా పనిచేస్తారు. చురుగ్గా ఉంటారు. నీరసం, అలసట తగ్గుతాయి. బద్దకం పోతుంది. శారీరక శ్రమ లేదా వ్యాయామం చేస్తున్నవారు, జ్వరం వచ్చిన వారు ఈ నట్స్‌ను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. వీటిని తినడం వల్ల షుగర్ ఉన్నవారికి కూడా ఎంతో మేలు జరుగుతుంది. షుగర్ లెవల్స్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఇవి ఎంతో సహాయం చేస్తాయి. ఇలా పీకన్ నట్స్‌ను రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. అయితే వీటిని రోజూ ఒక గుప్పెడు మోతాదులో తింటుంటే సరిపోతుంది.

# తాజాగా ట్రై చేయండి



చాలా మంది బిజీ లైఫ్‌లో పడిపోయి ఏ రోజుకారోజు తినాల్సిన తాజా కూరగాయలు, పండ్లను వారానికి సరిపడా తీసుకొచ్చి ఫ్రిజ్‌లో నిల్వచేసుకుంటున్నారు. ఎంత ఫ్రిజ్‌లో స్టోర్ చేసినా వారం తిరిగేసరికి అవి తాజాదనం కోల్పోతాయి. కొంతమంది కూరగాయలు తీసుకురాగానే అన్నింటినీ ఒకే ట్రేలో వేసి స్టోర్ చేస్తుంటారు. దీనివల్ల త్వరగా పాడైపోవడం ఖాయం. అలాకాకుండా ఎక్కువ రోజులపాటు కూరగాయలు పాడవకుండా తాజాగా ఉండాలంటే కొన్ని టిప్స్‌ను పాటిస్తే సరిపోతుంది.

ఐస్ క్యూబ్ ట్రేడ్: నెలల తరబడి కూరగాయలు తాజాగా ఉండాలంటే.. వాటిని కట్ చేసి ఐస్ ట్రేలో వేసి నూనె, నీరు వేసి ఫ్రీజ్ చేయండి. వీటిని మీరు కావాలనుకున్నప్పుడు డైరెక్ట్ గా వంటల్లో వేయండి. అయితే, నూనె వేసి ఫ్రీజ్ చేసినప్పుడు వంటల్లో వేసే నూనె ఎకువగా వేయకుండా జాగ్రత్తపడాలి. దీంతో ఆయిల్ ఎకువగా ఉండకుండా రుచికరంగా ఉంటుంది.

తడిపిపెట్టి: కొత్తిమీర, మెంతి, పుదీనా తదితర ఆకుకూరలు నిల్వ చేయడానికి వాటి చుట్టూ పేపర్ టవల్‌ని తడిపి చుట్టండి. లేదంటే ఓ అంగుళం నీరు ఉన్న గ్లాసులో నిలువుగా పెట్టి స్టోర్ చేయండి. దీనివల్ల అవి ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి. కంటెయినర్స్‌లో: ఎక్కువ మొత్తంలో తీసుకునే ఆహారపదార్థాలు చాలా రోజులు నిల్వచేయాలంటే గాలి చొరబడని కంటెయినర్స్‌లో భద్రపరచాలి. ఎయిర్ కంటెయినర్స్‌లో బెర్రీస్, టమాటలు, పుట్టగొడుగులు, మసాలా దినుసులను స్టోర్ చేస్తే.. అవి చాలాకాలం మన్నుతాయి.

# కృతిశెట్టి కెరీర్ ని మార్చే రిలీజ్ లతో!





టాలీవుడ్ లో కృతిశెట్టి కెరీర్ ఎలా సాగిందన్నది చెప్పాల్సిన పనిలేదు. అమ్మడు అందం, అభినయంతో తిరుగులేని నాయికగా ఎదుగుతుందని భావించారు. కానీ సొగసరి కెరీర్ అందుకు భిన్నంగా సాగింది. తెలుగు అవకాశాలు తగ్గడంతో? తమిళ, మలయాళ చిత్రాలపై దృష్టి పెట్టింది. మాలీవుడ్ లో మాత్రం అమ్మడికి గ్రాండ్ లాంచింగ్ దక్కింది. గతేడాది రిలీజ్ అయిన %-%ఏఆర్ ఎమ్%-% తో మంచి విజయం అందుకుంది. ఆ సినిమా ఏకంగా అమ్మడిని 100 కోట్ల క్లబ్లో కూర్చోబెట్టింది. కానీ ఆ తర్వాత అక్కడే కొత్త అవకాశాలు అందుకోవడంలో మాత్రం వెనుకబడే ఉంది.

**హ్యాట్రిక్ స్టార్ సరసన!**

%-%ఏ ఆర్ ఎమ్%-% తర్వాత ఇంత వరకూ మళ్లీ మరో సినిమాకు సైన్ చేయలేదు. కోలీవుడ్ లో మాత్రం రెండు సినిమాలు చేస్తోంది. – కస్టడీ – తో తమిళ్ లో లాంచ్ అయినా? ఆశించిన ఫలితావ్వలేదు. దీంతో ఇదే ఏడాది – లవ్ ఇన్సురెన్స్ – చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అవుతుంది. ఇందులో ప్రదీప్ రంగనాద్ కు జోడీగా నటిస్తోంది. నయనతార గెస్ట్ అప్పిరియన్స్ ఇస్తుండగా విగ్నేష్ శివన్ దర్శకత్వం వహిస్తోన్న చిత్రమిది. ప్రస్తుతం ప్రదీప్ రంగనాధ్ ఫుల్ ఫామ్ లో ఉన్నాడు. ఇప్పటికే విజయాలతో హ్యాట్రిక్ నమోదు చేసాడు.

**సక్సెస్ అయితే కొత్త ఛాన్సులు:**

తమిళ నటుడైనా తెలుగులోనే యువ హీరోకి మంచి ఫాలోయింగ్ ఉంది. యూత్ ఫుల్ కాన్సెప్ట్ లతో యువతకు బాగా రీచ్ అయ్యాడు. దీంతో ఈ సినిమాపై బేబమ్మ కూడా చాలా ఆశలు పెట్టుకుంది. ఈ సినిమా అమ్మడికి రెండు భాషల్లోనూ కలిసొచ్చే చిత్రం. తెలుగులో హిట్ అందుకుని చాలా కాలమవుతుంది. ఇక్కడ మళ్లీ నటిగా బిజీ అవ్వాలని ఆశపడుతుంది. గత సినిమా ఫలితాలు ఎలా ఉన్నా? ఈ సినిమాతో ఎలాగైనా హిట్ అందుకుని బిజీ నాయికగా మారాలని చూస్తోంది. సక్సెస్ అయితే కోలీవుడ్ లోనూ అమ్మడికి మంచి ప్రోత్సాహం లభిస్తుంది.

**స్టార్ లీగ్ లో ఛాన్స్ ఉందా:**

ఈ సినిమాతో పాటు కార్తీ సరసన %-%వా వాత్తయార్%-% లోనటిస్తోంది. ఈసినిమాపై కూడా అంచనాలు భారీగా ఉన్నాయి. అమ్మడి కిట్టీలో ఇదో బిగ్ ప్రాజెక్ట్ గా చెప్పొచ్చు. ఈ సినిమా విజయం సాధిస్తే అక్కడ స్టార్ హీరోలకు జోడీగా ఛాన్స్ వచ్చే అవకాశం ఉంది. ఆ రకంగా ఈ చిత్రం కూడా అమ్మడికి అక్కడ కీలకమనే చెప్పాలి. %-%లవ్ ఇన్సురెన్స్ – కంపెనీ %-%వా వాత్తయార్%-% వచ్చే నెలలోనే ప్రేక్షకుల ముందుకొస్తున్నాయి. ఏడాది ముగింపు వేళ అమ్మడికి ఈ రెండు సిని మాలు ఏ మేర కలిసొస్తాయి? అన్నది చూడాలి. అలాగే %-%జెన్నీ%-% అనే మరో తమిళ చిత్రంలోనూ నటిస్తోంది. ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది.



# ఈ సారైనా భాగ్యశ్రీ ఆశలు ఫలిస్తాయా?



రీసెంట్ టైమ్స్ లో తెలుగు తెరకు పరిచయమైన అందాల హీరోయిన్ల లిస్ట్ లో భాగ్యశ్రీ బోర్సే ముందుంటుంది. పాలరాతి బొమ్మలా ఉండే భాగ్యశ్రీ కలువల్లాంటి కళ్లతో ఎన్నో కబుర్లు చెప్పగలదు. భాగ్యశ్రీ ఎంతో గొప్ప అందగత్తె అనడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. రవితేజ హీరోగా వచ్చిన మిస్టర్ బచ్చన్ మూవీతో భాగ్యశ్రీ తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన సంగతి తెలిసిందే.

**రెండు ఫ్లాపులొచ్చినా అవకాశాలు**

ఆ సినిమా ఫ్లాపైనా అందులో అమ్మడి అందం, అందాల ఆరబోత, డ్యాన్సులు భాగ్యశ్రీకి అవకాశాలను తెచ్చిపెట్టాయి. ఆ తర్వాత విజయ్ దేవరకొండతో చేసిన కింగ్‌డమ్ మూవీ కూడా భాగ్యశ్రీకి తన స్టార్‌డమ్ పెంచుకోవడానికి ఉపయోగపడలేదు. మొదటి రెండు సినిమాలూ ఫ్లాపైనా కానీ ఆమెకు అవకాశాలు మాత్రం ఆగిపోలేదు.

**నవంబర్ 14న కాంత**

దుల్కర్ సల్మాన్ తో ఓ సినిమా, రామ్ పోతినేనితో ఓ సినిమాను లైన్ లో పెట్టి ఇప్పుడు ఆ రెండు సినిమాలనూ ఒకే నెలలో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతుంది భాగ్యశ్రీ. వాటిలో ముందుగా దుల్కర్ తో చేసిన కాంత నవంబర్ 14న రిలీజ్ కాబోతుంది. తెలుగు, తమిళ బైలింగ్యువల్ గా తెరకెక్కిన ఈ సినిమాలో భాగ్యశ్రీకి మంచి పాత్ర దక్కిందని ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతుంది.

**కాంతతో భాగ్యశ్రీ కోలీవుడ్ ఎంట్రీ**

పైగా కాంత మూవీతోనే భాగ్యశ్రీ తమిళ ఆడియన్స్ కు పరిచయం కాబోతుంది. తమిళంలో తాను ఎంట్రీ ఇస్తున్న మొదటి సినిమా తనకు మంచి సక్సెస్ ను అందిస్తుందని కాంతపై భాగ్యశ్రీ ఎన్నో ఆశలు పెట్టుకుంది. వాస్తవానికి భాగ్యశ్రీ, కాంత ప్రాజెక్టుతోనే లాంచ్ అవాల్సిందని, అందరికంటే భాగ్యశ్రీని ముందుగా గుర్తించింది తామేనని మొన్న కాంత ఈవెంట్ లో రానా కూడా చెప్పారు. కానీ కొన్ని కారణాల వల్ల కాంత లేటవగా, మిగిలిన సినిమాలు ముందొచ్చాయి. ట్రైలర్ చూస్తుంటే కాంత సినిమాలో భాగ్యశ్రీకి చాలా మంచి పాత్ర దక్కినట్టే అనిపిస్తుంది. కాంతతో మొదటి హిట్ ను అందుకుని, ఆ తర్వాత నవంబర్ నెలాఖరుకి ఆంధ్రా కింగ్ తాలూకాతో మరో హిట్ ను ఖాతాలో వేసుకుని బ్యాక్ టూ బ్యాక్ సక్సెస్ లు అందుకోవాలని భాగ్యశ్రీ చాలా ఆశపడుతుంది. మరి అమ్మడి ఆశలు ఈసారైనా తీరుతాయో లేదో చూడాలి.